
అభ్యుదయం

The Pride of Telugu national daily

RNI: TEL TEL /2019/12836



Wanted Reporters

తెలుగు రాష్ట్రాల్లో నియోజక వర్గాల వారిగా విలేఖరులు కావలెను

తెలంగాణ :- 9700026263

ఆంధ్రప్రదేశ్:- 9885426263

పబ్లిషర్ :ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ ఆదివారం 08-11- 2026 సంపుటి : 6 సంచిక : 262 ఎడిటర్ : ఆనంద్ రావు పేజీలు : 8 వెల : 3-00



7వ పీఆర్సీ బకాయిలు

అందేదెప్పుడో?

- డిగ్రీ లెక్చరర్లకు ఇంకా అందని మూడున్నరేండ్ల బకాయిలు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు మొరపెట్టుకున్న టీజీసీటీఏ
- మూడున్నరేండ్లుగా ఎదురుచూపులే.. ఖాతాల్లో జమైనా చేతికి అందని వైనం
- 900 మంది డిగ్రీ అధ్యాపకులకు తప్పని ఆర్థిక ఇబ్బందులు
- సీపీఎస్ ఖాతాల్లోనే నిలిచిపోయిన ఏడో వేతన సవరణ బకాయిలు
- విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పించకపోవడంపై అధ్యాపకుల ఆవేదన

2లో

వీఆర్ఎస్ శిక్ష కాదు..

ఉద్యోగిపై మచ్చ కాదు!

- ప్రజాప్రయోజనాలే ప్రాతిపదికగా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ నిర్ణయం
- సుప్రీంకోర్టు సంచలన స్పష్టీకరణ
- ఉద్యోగి పనితీరు, నిజాయితీ, సర్వీస్ రికార్డులే కీలకం
- ఊహాగానాలతో వీఆర్ఎస్ నిర్ణయం తీసుకుంటే కుదరదు



2లో

ఈ20 పేరుతో ఇదేం 420..!



- పెట్రోల్‌లో ఇథనాల్ మోతాదుపై దేశవ్యాప్త దుమారం
- 20 శాతం నిబంధనకు తూట్లు.. 31.2 శాతం వరకు కలిపారంటూ రాహుల్ ఆరోపణ
- మైలేజీ తగ్గితే బాధ్యత ఎవరిది? కేంద్రానికి సూటి ప్రశ్న
- కర్ణాటకలో 14 నమూనాల పరీక్ష.. 11లో అధిక ఇథనాల్ ఉన్నట్లు వెల్లడి
- ఐఓసీ నమూనాలో 31.2 శాతం.. హెచ్‌పీసీఎల్ నమూనాలో 30.5 శాతం!
- ఇంధనం ధర పూర్తిగా వసూలు చేస్తూ నాణ్యతను ఎందుకు వెల్లడించడం లేదు?
- ఇథనాల్ మిశ్రమంతో మైలేజీ తగ్గుతుందా? వాహనదారుల్లో ఆందోళన
- పాత వాహనాల ఇంజిన్లపై ప్రభావం పడుతుందంటూ అభ్యంతరాలు
- పెట్రోల్ బంకుల్లో ఇథనాల్ శాతాన్ని ప్రదర్శించాలని డిమాండ్
- రాహుల్ ఆరోపణలను ఖండించిన చమురు సంస్థలు
- బీఐఎస్ ప్రమాణాలకు అనుగుణంగానే ఈ20 పెట్రోల్ సరఫరా: సంస్థల స్పష్టీకరణ
- రాజకీయ ఆరోపణలు.. చమురు సంస్థల ఖండనల మధ్య అసలు నిజమేది?

వివరాలు 2లో

కరువు కష్టాలను కలిసికట్టుగా ఎదుర్కొందాం..

రైతులకు రేవంత్‌రెడ్డి పిలుపు

- గ్రామాల్లో పర్యటిస్తా... అన్ని జిల్లాలు తిరుగుతా
- ప్రజల్లోకి వెళ్లి సమస్యలు నేరుగా తెలుసుకుంటా
- ఎల్‌నినో కరువును కలిసికట్టుగా ఎదుర్కొందాం
- యాసంగిలో రైతులు ఆరుతడి పంటలే వేయాలి
- కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఇవ్వలేని దుస్థితి
- కేసీఆర్ కుటుంబం కమీషన్ల కక్కుర్తే కారణం
- రూ.10 వేల కోట్లతో కొడంగల్‌లో పనులు
- గడ్డం పెంచుకుంటే కేటీఆర్ రేవంత్ కాలేడు
- తండ్రి అయినా కొడుకును మందలించాల్సింది కాళేశ్వరంలో దొరికిపోయి
- మోదీకి మోకరిల్లారులగచర్ల రైతు మేళాలో రేవంత్‌రెడ్డి ప్రసంగం


- సంక్రాంతి తర్వాత రాష్ట్రవ్యాప్తంగా పర్యటనలు.. 'ప్రజాబలం' పేరుతో కొత్త కార్యక్రమం
- అన్ని జిల్లాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటా
- కరువు పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రజాప్రతినిధులు ప్రజల్లోనే ఉండాలి

2లో



వికారాబాద్ ప్రతినిధి/కొడంగల్,అభ్యుదయం

సంక్రాంతి పండగ తర్వాత రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటిస్తానని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఇందుకోసం ప్రజాబలం అని కొత్త కార్యక్రమాన్ని ప్రకటించారు. ఇందులో భాగంగా జిల్లాల్లో పర్యటించి ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటామని చెప్పారు. కరువు పరిస్థితులు ఏర్పడితే ప్రతి ఎమ్మెల్యే, మంత్రి, ప్రజాప్రతినిధి ప్రజల మధ్య ఉండాలన్నారు. ముఖ్యమంత్రిగా తాను కూడా ప్రజలకు అందుబాటులో ఉంటానని చెప్పారు. వికారాబాద్ జిల్లా, కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం లగచర్ల-హకీంపేట హబ్‌లో మూడు రోజుల పాటు కొనసాగనున్న మెగా రైతు మేళా, పారిశ్రామిక ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, అందరం కలిసికట్టుగా ఎల్‌నినోను ఎదుర్కొందామని పిలుపునిచ్చారు. ప్రస్తుతం ప్రాజెక్టుల్లో ఉన్న నీళ్లు తాగునీటి



జవాన్లతో దీపావళి వేడుకలు జరుపుకుంటా ప్రధాని మోదీ

- సైనికులతో దీపావళి జరుపుకోవడం ఆనవాయితీగా మారింది
- దేశ ప్రజల జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి
- ప్రతి ఒక్కరికీ శాంతి, సిరిసంపదలు కలగాలి
- చీకటిపై వెలుగు.. చెడుపై మంచి విజయానికి ప్రతీక దీపావళి

5. ఈ ఏడాది కూడా జవాన్ల మధ్యే పండుగ సంబరాలు

2 లో

- కాంగ్రెస్ దోపిడీకి రాహులే కొత్త పదం చెప్పాలె
- కంచే.. చేను మేస్తున్నట్టున్నది.. ప్రభుత్వం తీరు
- కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల
- టెండర్లలోనూ పాంగులేటి కంపెనీకే ప్రయోజనం
- 1,450 కోట్ల నుంచి రూ.6,825 కోట్లకు పెంపు
- చుక నీరివ్వకముందే ఐదు రెట్లకు పెరిగిన వ్యయం

తెలంగాణ ప్రజల సంపదకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వం సొంతవారికి దోచిపెడుతున్నది

క్రోనీ క్యాపిటలిజం, క్లెప్టోక్రసీ వంటి పదాలూ సరిపోవు

బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు



హైదరాబాద్, అభ్యుదయం

రాష్ట్రంలో కంచే.. చేను మేసిన చందంగా కాంగ్రెస్ సర్కార్ వ్యవహరిస్తున్నదని బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. తెలంగాణ ప్రజల సంపదకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వం.. సొంతవారికి దోచిపెడుతున్నదని నిప్పులు చెరిగారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకం టెండర్లలోనూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కంపెనీకి ప్రయోజనం చేకూర్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని తెలిపారు. 'ఓడినా పైచేయి నాదే' అన్నట్టుగా సర్కార్ వ్యవహారం ఉన్నదని విమర్శించారు. కొడంగల్-నారాయణపేట-మక్తల్ ఎత్తిపోతల పథకానికి ప్రభుత్వం టెండర్లు పిలిస్తే, రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటికి చెందిన సొంత కంపెనీ కూడా టెండర్లలో పాల్గొన్నదని ఆరోపించారు. మిగతా కంపెనీలన్నీ

మిగతా 2లో

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్



2లో

- అజ్ఞానపు చీకట్లు తొలగి జ్ఞాన కాంతులు రావాలి
- ప్రజల కష్టాలు తొలగి సర్వ సంపదలు చేకూరాలి
- రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించాలి
- బాణసంచా కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి

400కు పైగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములతో చైనా బలం

- 400కు పైగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములతో చైనా బలం
- హిందూ మహాసముద్రంలోనూ పట్టు సాధించేందుకు డ్రాగన్ వ్యూహం



2లో

అభ్యుదయం
The Pride of Telugu national daily

కరువు కష్టాలను కలిసికట్టుగా ఎదుర్కొందాం. రైతులకు రేవంత్‌రెడ్డి పిలుపు

అవసరాలకే సరి పోతాయని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ఎండలు మరింత మండిపోతాయని, నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.
రైతులు ఆరుతడి పంటలు వేయాలని, వేరే పంటలు వేస్తే పెట్టుబడులు కూడా చేతికందే పరిస్థితి లేదని చెప్పారు. అధిక దిగుబడినిచ్చే పంటలను ఎంచుకుని ఆధునిక సాగు పద్ధతులు పాటించాలన్నారు. తాండూరు కందిపప్పుకు ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చిందని, తాండూరు, కొడంగల్, పరిగి ప్రాంతాల జొన్నలు, సజ్జలు, కందులు, జొన్న రొట్టెలకు ప్రత్యేకత ఉందని, రైతులు అనుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. ఎల్‌నినోపై బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ప్రపంచవ్యాప్తంగా కరువు పరిస్థితులు నెలకొంటే ఒక్క తెలంగాణలోనే వచ్చినట్లు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. "బావబామ్మర్దులు ఊర్ల మీద పడి అబద్ధాలు, అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారు. వారి మాటలు నమ్మితే మట్టిపోసి అంబలి కాచుకున్నట్లే" అని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ నేతలు పదేళ్ల పాలనలో కమీషన్లకు కక్కుర్తి పడడం వల్లే కరువు సమయంలో కాళేశ్వరం నుంచి చుక్కనీరు ఇవ్వలేని దుర్భర పరిస్థితి ఏర్పడిందని సీఎం ఆరోపించారు.

కేంద్రం జాతీయ ప్రాజెక్టు హోదా ఇస్తామన్నా లెక్కచేయకుండా కేసీఆర్ ప్రాణహిత-చేవెళ్లను పక్కనబెట్టి, పేరు, ప్రాంతం, అంచనాలు మార్చి కాళేశ్వరం కట్టారన్నారు. "కాళేశ్వరం కట్టింది వాళ్లే.. కూలింది వాళ్ల హయాంలోనే" అన్నారు. మేడిగడ్డ వద్ద ఒక్క ఎకరా ఆయకట్టు కూడా లేదని, అన్నారం, సుందిళ్ల వద్దా లేదని, మరి ఈ బ్యారేజీలు గాడిదలు కాయడానికి కట్టారా అని ప్రశ్నించారు. మూడు బ్యారేజీల్లో గేట్లు దించి, మూడు పంప్‌హౌస్‌లు ఏకకాలంలో పనిచేస్తేనే శ్రీపాద ఎల్లంపల్లి నిండుతుందని, మేడిగడ్డలో 16 టీఎంసీలు ఉంటేనే కన్నెపల్లి నుంచి ఎత్తిపోయగలమని వివరించారు. మేడిగడ్డ వద్ద ఎత్తిపోయక పోవడం వల్లే నీళ్లు ఏపీకి పోతున్నాయన్న బీఆర్ఎస్ ఆరోపణలు అబద్ధమని, ఆ పార్టీ నేతలకు కనీస అవగాహన లేదని ఎద్దేవా చేశారు. ఆనాడు 'కాళేశ్వర్‌రావు'గా పొగిడించుకున్న హరీశ్‌రావు ఇప్పుడు మేడిగడ్డ పేరెత్తితే ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలో చేపట్టిన తుపాకులగూడెం-దేవాదుల, జలయజ్ఞంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మొదలుపెట్టిన రాజీవ్‌సాగర్ (ఇప్పటి సీతారామ) ప్రాజెక్టులే ఇప్పుడు లక్షల ఎకరాలకు నీరిస్తూ



ఖమ్మం జిల్లా రైతులను ఆదుకుంటున్నాయని చెప్పారు. కాళేశ్వరం అవకతవకలపై విచారణకు ఆదేశిస్తే, సీబీఐ విచారణ జాప్యం కోసం ఢిల్లీలో మోదీ ముందు మోకరిల్లింది మీరు కాదా అని బీఆర్ఎ?సను నిలదీశారు. పదేళ్లలో రాష్ట్ర బడ్జెట్ రూ.20 లక్షల కోట్లకు పైగా ఉన్నా పాలమూరులో ఒక్క సాగునీటి ప్రాజెక్టూ పూర్తి చేయలేదని, ఎస్ఎల్‌బీసీ, డిండి, అచ్చంపేట ఎత్తిపోతలు పూర్తిచేసి ఉంటే నల్లగొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో లక్షల ఎకరాలకు సాగునీరు అందేదని అన్నారు

వీఆర్ఎస్ శిక్ష కాదు.. ఉద్యోగిపై మచ్చ కాదు!

న్యూఢిల్లీ, నవంబర్ 07
ప్రభుత్వ ఉద్యోగుల స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వీఆర్ఎస్) వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వీఆర్ఎస్ అనేది శిక్షాత్మక చర్య కాదని, ఉద్యోగి ప్రవర్తనపై మచ్చ వేసే నిర్ణయంగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ప్రభుత్వ సేవల్లో ఉద్యోగిని కొనసాగించడం ప్రజాప్రయోజనాలకు అనుకూలంగా లేదని అధికారులు భావించినప్పుడు, నిబంధనలకు లోబడి వీఆర్ఎస్ అమలు చేయవచ్చని తేల్చిచెప్పింది. అయితే ఈ నిర్ణయం వ్యక్తిగత అభిప్రాయాలు, ఊహాగానాల ఆధారంగా కాకుండా స్పష్టమైన వాస్తవాలు, ఆధారాలతో కూడినదై ఉండాలని పేర్కొంది.రికార్డులే ప్రామాణికం: ఉద్యోగి వార్షిక రహస్య నివేదికలు, నిజాయితీ, పనితీరు, సామర్థ్యం, మొత్తం సర్వీస్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే వీఆర్ఎస్‌పై నిర్ణయం తీసుకోవాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ఉద్యోగిని 'డెడ్‌వుడ్'గా పరిగణించే సందర్భంలోనూ అందుకు తగిన ఆధారాలు అధికారిక రికార్డుల్లో ఉండాలని పేర్కొంది.
సమానత్వం పేరుతో వాదన చెల్లదు: తమతో సమాన పరిస్థితుల్లో ఉన్న ఇతర ఉద్యోగులకు వీఆర్ఎస్ అమలు చేయకుండా తమకే ఎందుకు వర్తింపజేశారని ఉద్యోగులు చేసిన వాదనను సుప్రీంకోర్టు తోసిపుచ్చింది. ప్రతి ఉద్యోగి పనితీరు, నిజాయితీ, సామర్థ్యాన్ని విడివిడిగా అంచనా వేయాల్సి ఉంటుందని తెలిపింది. ఒకరికి వీఆర్ఎస్ ఇచ్చి మరొకరికి ఇవ్వకపోవడం మాత్రమే వివక్ష కిందకు రాదని, రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ప్రకారం 'నెగెటివ్ ఈక్వాలిటీ'ని చట్టం గుర్తించదని స్పష్టం చేసింది.
న్యాయస్థానాల జోక్యం పరిమితం: ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు పాటించిందా..? అందుబాటులో ఉన్న ఆధారాలను పరిశీలించిందా..? సహేతుకమైన నిర్ణయం తీసుకుందా? అనే అంశాలనే న్యాయస్థానాలు పరిశీలించాల్సి ఉంటుందని ధర్మాసనం పేర్కొంది. 2017లో ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ ఆధారంగా 14 మంది ఉద్యోగుల్లో ఐదుగురికి వీఆర్ఎస్ అమలు చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన కేసు విచారణ సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేసింది.

మేం ఓడినా ప్రజల మనసులను గెలుచుకున్నాం

ఫలితాలను తారుమారుచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని పదేపదే ఖూనీచేస్తున్నారు. అందుకే చంద్రబాబు గెలిచి, నైతికంగా ఓడిపోయారు. మేం ఓడినా, ప్రజల మనసులను గెలుచుకున్నాం.అధికార బలంతో ఎన్నికలను గెలవొచ్చు. కానీ ప్రజల విశ్వాసాన్ని గెలవలేరు. ప్రజాస్వామ్యాన్ని అణచివేయొచ్చు, కానీ ప్రజల ఆకాంక్షలను అణచివేయలేరు.ఎన్ని అడ్డంకులు ఎదురైనా, ఎన్ని దాడులు జరిగినా, ఎన్ని నిర్బంధాలు విధించినా వెనుకడుగు వేయకుండా ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పోరాడిన మా పార్టీ నాయకులు, కార్యకర్తలు, మరీ ముఖ్యంగా మహిళలకు మరోసారి అభినందనలు. ఇదే స్ఫూర్తితో మా పోరాటాలు మరింత దృఢంగా కొనసాగుతాయి. ప్రజల ఆశీస్సులతో దృఢమైన నమ్మకం, అచంచల విశ్వాసంతో ఈ ప్రయాణం ముందుకు సాగుతుందని వైఎస్ జగన్ స్పష్టం చేశారు.

జవాన్లతో దీపావళి వేడుకలు జరుపుకుంటా: ప్రధాని మోదీ

న్యూఢిల్లీ: దేశ ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతి, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ఈ ఏడాది కూడా సైనికులతో కలిసి దీపావళి వేడుకలు జరుపుకోనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఎక్స్ ఖాతా వేదికగా మోదీ వీడియో సందేశాన్ని విడుదల చేశారు .దీపావళి వెలుగుల పండుగ అని, చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని పేర్కొన్నారు. దేశమంతా దీపాల కాంతులతో వెలిగిపోతున్న ఈ పర్వదినం ప్రతి ఒక్కరి భవిష్యత్తులో ఆనందం, శాంతి, శ్రేయస్సును నింపాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి ఏడాది భారత సైనికులతో కలిసి దీపావళి జరుపుకోవడం తనకు సంప్రదాయంగా మారిందని, ఈ ఏడాది కూడా ఆ ఆనవాయితీని కొనసాగిస్తానని మోదీ తెలిపారు.

రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కేసీఆర్

హైదరాబాద్ : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అజ్ఞానపు చీకట్లను తొలగించుకుని జ్ఞాన కాంతులను ఆహ్వానించాలనే సందేశాన్ని దీపావళి పండుగ మనకందిస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రజల కష్టాలు తొలగి, సర్వ సంపదలు చేకూరేలా, రాష్ట్రం తిరిగి ప్రగతి పథంలో పయనించేలా లక్ష్మీదేవి అమ్మవారు ప్రజలపై కరుణాకటాక్షాలు అందించాలని ప్రార్థించారు. బాణాసంచా కాల్చే సందర్భంలో తగు జాగ్రత్తలు తీసుకుంటూ కుటుంబ సభ్యులందరూ పండుగ సంబురాలు నిర్వహించుకోవాలని సూచించారు.

ప్రజలకు అయోడిన్ టాబ్లెట్‌లు పంచుతున్న ఇరాన్.. ఎందుకో తెలుసా..?



ఇరాన్ సర్కారు ప్రజలకు అయోడిన్ టాబ్లెట్‌లు పంచుతున్నది. యుద్ధరంగంలో ఉన్న తమకు ఎప్పుడు ఎలాంటి పరిస్థితి ఎదురవుతుందో తెలియక ముం దుజాగ్రత్త చర్యకు పూనుకుంది. అయితే యుద్ధానికి, అయోడిన్ టాబ్లెట్లకు సంబంధం ఏమిటని మీరు అనుమానిస్తున్నారా..? కానీ ఆ రెండింటికీ సంబంధం ఉన్నది. ఆ సంబంధం ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం..యుద్ధంలో భాగంగా అమెరికా ఇప్పటికే ఇరాన్‌పై భీకర దాడులకు పాల్పడింది. ఈ క్రమంలోనే మళ్లీ దాడులు చేస్తామని సంకేతాలు కూడా ఇస్తున్నది. అమెరికా మళ్లీ దాడులు గనుక చేస్తే ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకునే అవకాశం ఉంది. అణుకేంద్రాలపై డ్రోన్, మిస్సైల్ దాడులు జరిగినప్పుడు పరిసర ప్రాంతాల ప్రజలు తీవ్ర రేడియేషన్‌కు గురయ్యే ప్రమాదం ఉన్నది. అయోడిన్ టాబ్లెట్‌లు యాంటీ రేడియేషన్ స్వభావాన్ని కలిగి ఉంటాయి. అందుకే అణుకేంద్రాలకు సమీపంలోని ప్రజలకు ముందు జాగ్రత్తగా ఇరాన్ అయోడిన్ టాబ్లెట్‌లు పంచుతున్నది.

7వ పీఆర్సీ బకాయిలు అందేదెప్పుడో?

హైదరాబాద్, నవంబర్ 7 రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధ్యాపకులకు 7వ వేతన సవరణ బకాయిలు అందని ద్రాక్షగా మిగిలాయి. మూడున్నరేండ్ల బకాయిలు అందకుండాపోయాయి. ఫలితంగా అధ్యాపకులకు నిరీక్షణ తప్పడంలేదు.
ప్రభుత్వం ఖాతాల్లో వీటిని జమచేసినా చేతికి అందకపోవడంతో దాదాపు 900 మంది అధ్యాపకులకు అవస్థలు తప్పడంలేదు.సీపీఎస్ అధ్యాపకులు ఎదుర్కొంటున్న ఈ సమస్యను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీ టీచర్స్ అసోసియేషన్ (టీజీసీటీఏ) రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బ్రిజేష్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం డిప్యూటీ సీఎం భట్టి విక్రమారను కలిసి మొరపెట్టుకున్నారు యూజీసీ నిబంధనల ప్రకారం పదేండ్లకోసారి కేంద్ర ప్రభుత్వం వేతన సవరణ ప్రకటిస్తుంది. ఇందులో భాగంగా ఏడో వేతన సవరణ 2016 జనవరి 1 నుంచి అమల్లోకి వచ్చింది.
తెలంగాణ ప్రభుత్వం ఇందుకు సంబంధించి 2019 జూన్ 29న అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. అయితే రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీల్లో పనిచేస్తున్న సుమారు 900 మంది సీపీఎస్ అధ్యాపకులకు మూడున్నరేండ్ల (మూడేండ్ల ఆరు నెలలు) వేతన సవరణ బకాయిలు మాత్రం ఇప్పటికీ అందలేదు. ఈ మొత్తాలను ప్రభుత్వం సంబంధిత ఉద్యోగుల సీపీఎస్ /సీఎస్ఎస్ , జీపీఎఫ్ ఖాతాల్లో జమ చేసినప్పటికీ వాటిని విత్ డ్రా చేసుకుని వినియోగించుకునే వెసులుబాటు కల్పించలేదు.
దీంతో ఖాతాల్లో కనిపిస్తున్నా.. ఇవి అవసరాలకు ఉపయోగించుకోలేని పరిస్థితి నెలకొన్నది. దీంతో అధ్యాపకులు ఆయా మొత్తాన్ని వాడుకునే అవకాశం లేకుండా పోయింది.

తెలంగాణ ప్రజల సంపదకు రక్షణగా ఉండాల్సిన ప్రభుత్వం సొంతవారికి దోచిపెడుతున్నది

కాగితాలపైనే ఉన్న నామమాత్రపు సంస్థలని, చివరికి ఒక కంపెనీ మాత్రమే పోటీలో మిగిలి విజయం సాధించేలా వ్యవహారం నడిచిందని శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు.

ప్రాజెక్టు అంచనా వ్యయం భారీగా పెరగడంపై కేటీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. 2014లో సుమారు రూ.1,450 కోట్లుగా ఉన్న ప్రాజెక్టు వ్యయం ప్రస్తుతం రూ.6,825 కోట్లకు చేరిందని పేర్కొన్నారు. అంటే దాదాపు ఐదు రెట్ల వ్యయం పెరిగిందని, ప్రజాధనాన్ని ఈ స్థాయిలో ఖర్చు చేస్తున్నా ఇప్పటివరకు ప్రాజెక్టు ద్వారా చుక నీరు కూడా కాంగ్రెస్ సర్కార్ అందించలేదని విమర్శించారు. ప్రాజెక్టు నిర్మాణం పేరుతో అంచనా వ్యయాన్ని భారీగా పెంచుతూ, టెండర్ల ప్రక్రియను కూడా తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని మండిపడ్డారు. ఓవైపు తెలంగాణలో ప్రజలు తాగునీటి కోసం ట్యాంకర్ల వద్ద క్యూలో నిలబడాల్సిన దుస్థితి నెలకొంటే, మరోవైపు సాగునీటి ప్రాజెక్టుల పేరుతో కాంగ్రెస్ నాయకులు రాష్ట్ర సంపదను దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు.
బహిరంగ దోపిడీకి పదాలు సరిపోవు
టెండర్ల వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ స్పందించి ఇలాంటి దోపిడీకి సరిపోయే కొత్త పదాన్ని సూచించాలని కేటీఆర్ ఎద్దేవా చేశారు. క్రోనీ క్యాపిటలిజం, క్లెప్టోక్రసీ వంటి పదాలు కూడా తెలంగాణలో జరుగుతున్న ఈ దోపిడీని వివరించడానికి సరిపోవడం లేదని విమర్శించారు. ప్రాజెక్టుల పేరుతో తమకు అనుకూలమైన కంపెనీలకే ప్రయోజనం చేకూర్చే కాంగ్రెస్ ప్రభుత్వ విధానాన్ని తీవ్రంగా తప్పుబట్టారు.

ఈ20 పేరుతో ఇదేం 420..!

న్యూఢిల్లీ, నవంబర్ 07
పెట్రోల్ బంకులో ఇంధనం కొడుతున్నది ఈ20 పెట్రోలా..? లేక వినియోగదారుల జేబులకు చిల్లు పెట్టే 420 వ్యవహారమా..? దేశవ్యాప్తంగా ఇప్పుడు ఇదే ప్రశ్న తీవ్ర చర్చకు దారితీస్తోంది. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలుపుతున్నామని కేంద్ర ప్రభుత్వం చెబుతుండగా.. అంతకుమించి మిశ్రమం జరుగుతోందంటూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సంచలన ఆరోపణలు చేశారు. కర్ణాటకలోని ఏడు జిల్లాల నుంచి సేకరించిన 14 పెట్రోల్ నమూనాలను పరీక్షించగా.. 11 నమూనాల్లో నిర్దేశిత 20 శాతం పరిమితిని మించి ఇథనాల్ ఉన్నట్లు వెల్లడైందని పేర్కొన్నారు. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ నమూనాలో ఏకంగా 31.2 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం నమూనాలో 30.5 శాతం ఇథనాల్ ఉన్నట్లు ఆరోపించారు. మరి ఈ అదనపు మిశ్రమానికి బాధ్యత ఎవరిది? కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటోందంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ20 కాస్తా 420గా మారిందంటూ ప్రభుత్వ విధానంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

వాహనదారులకు మైలేజీ షాక్!
ఇంధన ధర మాత్రం పూర్తిగా వసూలు చేస్తూ.. అందులో ఎంత శాతం ఇథనాల్ కలుపుతున్నారో వినియోగదారులకు ఎందుకు వెల్లడించడం లేదని రాహుల్ ప్రశ్నించారు. వాహన సామర్థ్యానికి మించిన ఇథనాల్ మిశ్రమం వినియోగిస్తే మైలేజీ తగ్గడం, ఇంజిన్ పనితీరుపై ప్రభావం పడటం వంటి సమస్యలు తలెత్తే అవకాశాలున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ20 ఇంధనానికి అనుకూలంగా రూపొందించని పాత వాహనాల యజమానులు అదనపు ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఒకవైపు పెట్రోల్ ధరల భారం.. మరోవైపు మైలేజీ తగ్గుదల, మరమ్మతుల ఖర్చులు.. ఇలా సామాన్య వాహనదారులపై రెండు వైపులా భారం పడుతోందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పెట్రోల్ బంకుల్లో ఇథనాల్ శాతాన్ని తప్పనిసరిగా ప్రదర్శించాలని, నిబంధనలు ఉల్లంఘించిన సంస్థలపై చర్యలు తీసుకోవాలని ప్రధాని మోదీని డిమాండ్ చేశారు.

ఆరోపణలు అవాస్తవం: చమురు సంస్థలు
మరోవైపు రాహుల్ గాంధీ ఆరోపణలను చమురు సంస్థలు తీవ్రంగా ఖండించాయి. ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం సంస్థలు తాము సరఫరా చేస్తున్న ఈ20 పెట్రోల్ బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ నిర్దేశించిన ఐఎస్ 17021 ప్రమాణాలకు అనుగుణంగానే ఉందని స్పష్టం చేశాయి.

400కు పైగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములతో చైనా బలం

బీజింగ్: చైనా తన నౌకాదళాన్ని అత్యంత వేగంగా విస్తరిస్తోంది. ఇప్పటికే భారీగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములతో ప్రపంచంలోనే అతిపెద్ద నౌకాదళంగా అవతరించింది. అమెరికా గణాంకాల ప్రకారం చైనా వద్ద ఇప్పుడు 400కు పైగా యుద్ధ నౌకలు, జలాంతర్గాములు ఉన్నాయి. నౌకల సంఖ్య పరంగా ఇది అమెరికా నౌకాదళం కంటే సుమారు 35 శాతం ఎక్కువ. ప్రస్తుతం చైనా వద్ద మూడు విమాన వాహక నౌకలు సేవలందిస్తున్నాయి. మరో విమాన వాహక నౌక నిర్మాణంలో ఉంది. అయితే, ఇది అణుశక్తితో పనిచేసే అవకాశం ఉందని పాశ్చాత్య దేశాల రక్షణ రంగ నిపుణులు అభిప్రాయపడుతున్నారు.
చైనా పెరుగుతున్న సముద్ర సైనిక బలం ఇప్పుడు అమెరికా రక్షణ రంగ వ్యూహకర్తలకు ఆందోళన కలిగిస్తోంది. రోజూ సుమారు 100 చైనా నౌకలు ఆసియాలోని కీలక సముద్ర మార్గాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నట్లు ఓ నివేదిక పేర్కొంది. చైనా నౌకాదళ కార్యకలాపాలు దక్షిణ చైనా సముద్రం, తైవాన్ పరిసరాలకే పరిమితం కావడం లేదు. ఫిలిప్పీన్స్ తూర్పు ప్రాంతం, జపాన్ దక్షిణ తీర ప్రాంతాలతో



పాటు పశ్చిమ పసిఫిక్, గల్ఫ్ ఆఫ్ ఏడెన్ వరకు విస్తరిస్తున్నాయి. భారత మహాసముద్రంలోనూ తన ఉనికిని పెంచుకునే దిశగా చైనా అడుగులు వేస్తోంది. భవిష్యత్తులో ఆ దేశ జలాంతర్గాములు హిందూ మహాసముద్రంలో తరచుగా కార్యకలాపాలు నిర్వహించే అవకాశం ఉందని అమెరికా నిఘా వర్గాలు అంచనా వేస్తున్నాయి.ప్రస్తుతం ప్రపంచంలోనే అతిపెద్ద వాణిజ్య నౌకల తయారీ దేశంగా చైనా కొనసాగుతోంది. ప్రపంచ వాణిజ్య నౌకల ఉత్పత్తిలో సగానికి పైగా వాటా ఆ దేశానిదే. ఇదే భారీ నౌకా నిర్మాణ సామర్థ్యాన్ని యుద్ధ నౌకల తయారీకీ ఉపయోగిస్తోంది. షాంఘై సమీపంలోని చాంగ్‌షింగ్ దీవిలో ఉన్న నౌకా నిర్మాణ కేంద్రాల్లో ఒకేసారి యుద్ధ నౌకలు, డిస్ట్రాయర్లు, ఫ్రిగేట్లు, జలాంతర్గాములను నిర్మిస్తున్నారు. 2020 నుంచి ఇప్పటివరకు చైనా 71 ప్రధాన యుద్ధ నౌకలు, జలాంతర్గాములను తన నౌకాదళంలో చేర్చినట్లు అమెరికా గణాంకాలను ఉటంకిస్తూ నివేదిక వెల్లడించింది.సముద్ర మార్గాలపై పట్టు సాధించడం, వివాదాస్పద ప్రాంతాల్లో తమ ఆధిపత్యాన్ని పెంచుకోవడం చైనా వ్యూహంలో కీలకంగా మారింది. తైవాన్‌ను తమ ఆధీనంలోకి తీసుకోవాలన్న లక్ష్యంతో పాటు, భవిష్యత్తులో అమెరికా సైనిక జోక్యాన్ని అడ్డుకునే సామర్థ్యాన్ని పెంచుకోవాలని చైనా భావిస్తోంది. మరోవైపు జపాన్, తైవాన్, ఫిలిప్పీన్స్ వంటి మిత్రదేశాల ప్రయోజనాలను కాపాడుతూ చైనా ఆధిపత్యాన్ని నియంత్రించాలని అమెరికా ప్రయత్నిస్తోంది. దీంతో ఇండో-పసిఫిక్ ప్రాంతంలో ఇరు దేశాల మధ్య నౌకాదళ పోటీ మరింత పెరుగుతోంది. ఈ పరిణామాలు అంతర్జాతీయ సముద్ర వాణిజ్యం, ప్రాంతీయ భద్రతపై ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది.

మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో బాలికకు తిరిగి పాఠశాలలో ప్రవేశం



నెల్లూరు, : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ప్రత్యేక చొరవతో చదువుకు దూరమైన కొండాపురం కేజీబీవీ పాఠశాల పదో తరగతి విద్యార్థినిని తిరిగి పాఠశాలకు చేర్చి, ఆమె చదువును కొనసాగించేలా అధికారులు చర్యలు చేపట్టారు. రెవెన్యూ, పోలీస్, విద్యాశాఖ అధికారులతో కూడిన ప్రత్యేక బృందం బాలికను తిరిగి కొండాపురం తీసుకువచ్చి, కేజీబీవీ పాఠశాలలో మళ్లీ ప్రవేశం కల్పించింది. బాలిక చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా ఉండేలా ఆమె తండ్రికి విద్యాభ్యాసం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా బాలిక మాట్లాడుతూ.. "నేను ఇటీవల పోస్ట్ చేసిన వీడియోను చూసిన వెంటనే స్పందించి, నన్ను తిరిగి కొండాపురం తీసుకువచ్చి, మళ్లీ పాఠశాలలో ప్రవేశం కల్పించిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకుంటానని మాట ఇస్తున్నాను" అని తెలిపింది.బాలిక ఉన్నత విద్యను అభ్యసించాలనే ఆకాంక్షకు ఎలాంటి ఆటంకం కలగకుండా, ఆమె లక్ష్యాన్ని నెరవేర్చేందుకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.

బాలిక సమస్యపై వెంటనే స్పందించి, ప్రత్యేక బృందాన్ని పంపించి ఆమెను తిరిగి పాఠశాలలో చేర్పించేలా చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్పీ అజిత వేజెండ్ల..ను మంత్రి నారా లోకేష్ అభినందించారు.

ఇటీవల చదువుకు దూరమై హైదరాబాద్‌లో తన తండ్రి వద్ద ఉంటున్న బాలిక, తిరిగి చదువుకోవాలనే తన ఆకాంక్షను, ఆవేదనను విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు ట్విట్టర్ ద్వారా తెలియజేసిన విషయం తెలిసిందే.

ప్రజా తీర్పులో తిరుగులేని విజయం..

కృష్ణగిరిలో మర్రి శ్రీరాములు ప్రభంజనం



క్రిష్ణగిరి పత్తికొండ నియోజకవర్గం క్రిష్ణగిరి మండల జడ్పీటీసీ ఎన్నిక ప్రక్రియలో టీడీపీ ఎమ్మెల్యే కేఈ శ్యామ్ కుమార్ బలపరచిన స్వతంత్ర అభ్యర్థి మర్రి శ్రీరాములు మండల ప్రజలతో మమేకమై ప్రతి గ్రామంలో తమ తోటి నాయకులతో ప్రచారంలో తనదైన శైలితో మార్క్ చూపించగలిగారు. ప్రజలతో మమేకమై తమ పాలనతో అభివృద్ధి చూపించటానికి, మండలాన్ని అభివృద్ధి చెయ్యటానికి ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు.. కానీ క్రిష్ణగిరి మండల ప్రజలకు వారిపై వున్న నమ్మకాన్ని ఓటు అనే ఆయుధంతో స్పష్టమైన మెజారిటీ ఇచ్చి చూపించారు. ఊహించని ఓట్ల భారీ మెజారిటీతో జడ్పీటీసీ పీఠం కైవసం.. టీడీపీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి.. తిరుగులేని విజయంతో మండల రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు..కృష్ణగిరి మండల రాజకీయాల్లో మర్రి శ్రీరాములు పేరు మారుమోగింది. జడ్పీటీసీ ఎన్నికల ఫలితాల్లో భారీ విజయాన్ని నమోదు చేస్తూ టీడీపీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి మర్రి శ్రీరాములు అఖండ మెజారిటీతో జయకేతనం ఎగురవేశారు.మండలవ్యాప్తంగా లభించిన ప్రజా మద్దతుతో ప్రత్యర్థులపై స్పష్టమైన ఆధిక్యాన్ని సాధించి జడ్పీటీసీ పీఠాన్ని సొంతం చేసుకున్నారు. ఎన్నికల సమరం మొదలైన నాటి నుంచి కృష్ణగిరి మండలంలో జడ్పీటీసీ ఫలితంపై రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. ప్రచార కార్యక్రమాలు, గ్రామాల్లో రాజకీయ సందడి, కార్యకర్తల కృషి మధ్య సాగిన ఎన్నికల పోరులో మర్రి శ్రీరాములు తన విజయాన్ని ఘనంగా నమోదు చేసుకున్నారు. ఓట్ల లెక్కింపు పూర్తయ్యే సమయానికి 15,704 ఓట్ల భారీ మెజారిటీ ఆయన ఖాతాలో చేరడంతో అభిమానులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి.ఈ విజయం కృష్ణగిరి మండల రాజకీయాల్లో ఒక ప్రత్యేక ఘట్టంగా నిలిచింది. టీడీపీ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఇంతటి భారీ ఆధిక్యాన్ని సాధించడం ఆయన విజయానికి మరింత ప్రాధాన్యతను తీసుకొచ్చింది. ఎన్నికల ఫలితంతో ఆయన అనుచరుల్లో కొత్త ఉత్సాహం నెలకొనగా, గ్రామాల్లో అభిమానులు సంబరాలు జరుపుకొన్నారు.

అభివృద్ధి ప్రస్థానానికి కొత్త వేదిక

జడ్పీటీసీగా మర్రి శ్రీరాములు ముందున్నది మరో కీలక ప్రస్థానం. కృష్ణగిరి మండలంలోని గ్రామాల అభివృద్ధికి జిల్లా పరిషత్ ద్వారా నిధులు, ప్రభుత్వ పథకాలు, మౌలిక సదుపాయాలు అందేలా కృషి చేసే అవకాశం ఆయనకు లభించింది. గ్రామీణ ప్రజల చిరకాల సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఆయనపై ఉంది.రైతులకు సాగునీటి సౌకర్యాలు, గ్రామాలకు మెరుగైన రహదారులు, తాగునీటి వసతి, విద్యా సంస్థల అభివృద్ధి, వైద్య సేవల విస్తరణ, గ్రామీణ యువతకు అవకాశాలు వంటి అంశాల్లో చొరవ చూపాలని మండల ప్రజలు ఆశిస్తున్నారు.

భారీ మెజారిటీ.. మరింత పెద్ద బాధ్యత

అత్యధిక ఓట్ల మెజారిటీతో సాధించిన ఈ విజయం మర్రి శ్రీరాములు రాజకీయ జీవితంలో ఒక మైలురాయి. ప్రజలు అందించిన ఈ విజయాన్ని అభివృద్ధి కార్యక్రమాల రూపంలో తిరిగి ప్రజలకు అందించే అవకాశం ఆయన ముందుంది. కృష్ణగిరి మండలంలోని అన్ని గ్రామాల ప్రజలను సమానంగా ఆదరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా తనదైన ముద్ర వేయాలని అభిమానులు, కార్యకర్తలు ఆకాంక్షిస్తున్నారు.

ఎన్నికల బరిలో విజయకేతనం ఎగురవేసిన మర్రి శ్రీరాములు.. ఇప్పుడు కృష్ణగిరి మండల అభివృద్ధి ప్రస్థానంలో తనదైన ముద్ర వేయబోతున్నారు. భారీ మెజారిటీతో లభించిన ఈ ప్రజా విజయంతో కృష్ణగిరి రాజకీయాల్లో ఆయన పేరు మరోసారి బలంగా వినిపించింది.

ఇరాన్ ను కొట్టలేక.. పాపం అమెరికాకు ఎంత గతి పట్టింది?



ఇరాన్ , ప్రపంచంలోనే తామే 'సూపర్ పవర్' అని చెప్పుకునే అమెరికాకు ఇప్పుడు ఒక కొత్త దిగులు పట్టుకుంది. ప్రత్యర్థి దేశాలపై సాంకేతికతతో దాడి చేయడం లేదా ఆర్థిక ఆంక్షలతో ఊపిరాడకుండా చేయ డం అంతా పాత పద్ధతి. అందుకేనేమో.. ఇరాన్‌ను నేరుగా ఎదుర్కొనే ధైర్యం సరిపోక.. ఇప్పుడు కొత్త రకం "స్కీమ్"తో మార్కెట్లోకి వచ్చింది. అదేంటో తెలుసా? 'సమాచారం ఇవ్వండి.. కోట్లు పట్టుకెళ్లండి' అని వేడుకుంటున్న దైన్యం కనిపిస్తోంది. ఇరాన్ అణు రహస్యాలను తమకి అందిస్తే ఏకంగా 20 మిలియన్ డాలర్లు అంటే మన భారతీయ కరెన్సీలో సుమారు రూ. 190 కోట్లకు పైగా బహుమతిగా ఇస్తామంటూ అమెరికా ప్రభుత్వ 'రివార్డ్స్ ఫర్ జస్టిస్' విభాగం దండోరా వేస్తోంది. "షాపింగ్ మాల్స్‌లో బై వన్ గెట్ వన్ ఆఫర్లు చూశాం కానీ గూఢచర్యాన్ని ఇలా వీధి చివర ప్రకటనలా మార్చేయడం ఒక్క అమెరికాకే చెల్లింది" అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు.ూశ్రీంశీ =ముఎ – ట్రంప్ ను ముట్టడిస్తున్న '1974 నాటి వాటర్‌గేట్' చేదు జ్ఞాపకాలు సాధారణంగా ఏ సీక్రెట్ ఏజెన్సీ అయినా శత్రుదేశాల గుట్టు రట్టు చేయడానికి కన్నులకి కనపడని సీక్రెట్ ఏజెంట్లను వాడుతుంది. ప్రపంచంలోనే నంబర్ 1 సీక్రెట్ సర్వీస్ లు అయిన సీఐఏ, ఇజ్రాయెలీ 'మోసాద్' వంటి సంస్థల వద్ద లేని పరిజ్ఞానం లేదని బిల్డప్ ఇచ్చే అమెరికా.. ఇప్పుడు ఇరాన్ అణు కేంద్రాలు ఎక్కడున్నాయి? అక్కడ శాస్త్రవేత్తలు ఏం చేస్తున్నారు? పరికరాలు ఎక్కడి నుంచి వస్తున్నాయి? అని సాధారణ ప్రజలను అడగడం చూస్తుంటే జాలి వేయక తప్పడం లేదు.ూశ్రీంశీ =ముఎ – కేరళ నుంచి అమెరికా వరకు.. లాస్ ఏంజెలెస్ తొలి భారతీయ సంతతి మేయర్‌గా నిత్యా రామన్! ూఒజవతీఅంవఎవత్ అంతర్జాతీయ నిఘా వ్యవస్థలు ఉన్నప్పటికీ.. ఇరాన్ పక్కా వ్యూహంతో తన అణు సమాచారాన్ని ఎవరికీ దొరక్కుండా దాచేసింది. దాంతో విసిగిపోయిన అమెరికా "బాబోయ్.. మా ఏజెంట్ల వల్ల కావట్లేదు.. ఇరాన్ వీధుల్లో తిరిగే సామాన్యులైనా మాకు సమాచారం చెప్పండి.. రూ.190 కోట్లతో పాటు మీ కుటుంబాన్ని కూడా వేరే దేశానికి తరలించే బాధ్యత మాదే" అంటూ ప్యాకేజీలు ప్రకటిస్తోంది. సైనిక బలంతో లేదా దౌత్యంతో లొంగదీసుకోవాల్సిన స్థానంలో ఉన్న అమెరికా ఇలా నగదు బహుమతుల ఆఫర్లతో ముందుకొస్తుంటే అంతర్జాతీయ రాజకీయాల్లో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. ఇరాన్‌ను నేరుగా ఏమీ చేయలేక.. ఇలా పరోక్షంగా అక్కడి ప్రజలకు ఆశ చూపి నిఘా సేకరించాలనుకోవడం అమెరికా 'బలహీనత'కు సజీవ సాక్ష్యమని అంటున్నారు. ూశ్రీంశీ =ముఎ – డెమోక్రాట్లు గెలిచారు కదా.. ట్రంప్ ను దించేయవచ్చా?

ఇరాన్ అణు కార్యక్రమం అమెరికా నిద్రను ఎంతగా చెడగొడుతోందో ఈ ఒక్క ప్రకటనతో అర్థమవుతోంది. భవిష్యత్తులో ఇరాన్ శాస్త్రవేత్తల టీ షెడ్యూల్స్.. లంచ్ బాక్స్ వివరాలు చెప్పినా కూడా కోట్లు కురిపిస్తారేమో అని విశ్లేషకులు ఎద్దేవా చేస్తున్నారు. ఇరాన్ ముందర అగ్రరాజ్యం తన అసహాయతను ఇలా ఓపెన్ ఆఫర్ రూపంలో ఒప్పుకోవడం ఇప్పుడు ప్రపంచ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. అగ్రరాజ్యం పరువు అంగడి బజారులో సరుకులా మారింది.ధన త్రయోదశి మరీ.. మనోళ్ల బంగారం కొనుగోళ్లు ఏం రేంజ్ లో ఉన్నాయంటే? ధనత్రయోదశి సందర్భంగా దేశవ్యాప్తంగా కొనుగోళ్లు భారీగా పెరిగాయి. ఈ పండగ వేళ మార్కెట్‌లో రూ.లక్ష కోట్లకు పైగా వ్యాపారం జరగగా, బంగారం, వెండి కొనుగోళ్లకే రూ.60 వేల కోట్లు ఖర్చు చేసినట్లు అంచనాలు వెలువడ్డాయి. గృహోపకరణాలు, ఎలక్ట్రానిక్స్ అమ్మకాలు 20-25 శాతం పెరిగాయి. మరోవైపు మారుతీ సుజుకీ ఒక్కరోజే 30 వేల కార్లను డెలివరీ చేసి రికార్డు సృష్టించింది.

: ధన త్రయోదశి మరీ.. మనోళ్ల బంగారం కొనుగోళ్లు ఏం రేంజ్ లో ఉన్నాయంటే? మనోళ్లకు బంగారం.. వెండి అంటే పంచ ప్రాణాలు.. పసిడి అంటే అది ఒక ఎమోషన్.. 'షాక్ కొట్టేలా ధరలున్నా సరే.. పండగొచ్చిందంటే చాలు షాపుల ముందు క్యూ కట్టాల్సిందే' అనేది మన భారతీయులు రూపొందించుకున్న రూల్.. దీన్ని ఎవరూ బ్రేక్ చేయలేరు.. ఈసారి ధనత్రయోదశి కూడా అదే రేంజ్ వినోదాన్ని పంచింది. మార్కెట్‌లో రూ.లక్ష కోట్లకు పైగా వ్యాపారం జరిగిందట.. ఇందులో కేవలం బంగారం, వెండి కోసమే ఏకంగా రూ. 60 వేల కోట్లు గుమ్మరించేశారంటే మనోళ్ల ధైర్యం ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. అయ్యో మొన్నటిదాకా తులం బంగారం ధర చూసి గుండె పట్టుకున్నారే.. ఇప్పుడేలా కొంటున్నారు?" అని ఎవరికైనా అనుమానం రావచ్చు. కానీ మనోళ్ల లాజిక్ వేరు.. ధర కాస్త తగ్గడం ఆలస్యం.. "రేపు మళ్ళీ పెరుగుతుందేమో వెంటనే కొనేద్దాం" అని జ్యువెలరీ షాపుల ముందు దండయాత్ర చేశారు.


షర్మిల ఓవర్ కాన్ఫిడెన్స్



బాపట్ల , బాపట్ల జిల్లా చీరాల మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ 42 వార్డుల్లో పోటీ చేసి 10 స్థానాలు గెలుచుకుందని వైఎస్ షర్మిల తెలిపారు. ఈ విజయానికి స్థానిక పార్టీ అధ్యక్షుడు ఆమంచి కృష్ణమోహన్ కృషే కారణమని అభినందించారు. చీరాలలో కాంగ్రెస్ రెండో స్థానంలో నిలిచి ప్రతిపక్ష పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. అయితే, రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పుంజుకోవాలంటే ఆమంచి తరహాలో జిల్లాలవారీగా బలమైన నాయకత్వం, క్షేత్రస్థాయి సంస్థాగత బలోపేతం అవసరమనే చర్చ సాగుతోంది.

షర్మిల ఓవర్ కాన్ఫిడెన్స్ బాపట్ల జిల్లా చీరాల మునిసిపాలిటీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 10 వార్డులను దక్కించుకుంది. ఇది ఒకరకంగా.. పార్టీకి బూస్ట్ ఇచ్చిన ట్టేనన్న చర్చ సాగుతోంది. ఈ వ్యవహారంపై స్పందించిన షర్మిల.. 44 స్థానాల్లో భాగంగా, 42 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టి, 10 స్థానాలను గెలిచామని పేర్కొన్నారు. పార్టీ పుంజుకుంటోందనడానికి ఇదే పెద్ద ఉదాహరణగా ఆమె పేర్కొన్నారు. అయితే.. ఈ విజయం పూర్తిగా స్థానిక జిల్లా పార్టీ అధ్యక్షుడు ఆమంచి కృష్ణమోహన్‌కే దక్కనుందని చెప్పారు. పార్టీని రెండో స్థానంలో నిలబెట్టడంలో ప్రత్యక్ష పాత్ర పోషించారని అభినందించారు. కాంగ్రెస్ సారథ్యంలో చీరాలలో అభ్యర్థుల గెలుపు ఆమంచి కష్టానికి దక్కిన ప్రతిఫలమని ఆమె పేర్కొన్నారు. ూశ్రీంశీ =ముఎ – టీడీపీలో 'బీచ్' వార్: ఎంపీ Vూ ఎమ్మెల్యే ..! స్థానికంగా ప్రజా సమస్యలపై ఆమంచి అకుంఠిత పోరాట పటిమకు నిదర్శనమన్న షర్మిల.. చీరాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం.. నిజమైన ప్రజాస్వామ్య విజయంగా పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీనే ఇక ప్రత్యామ్నాయం అనడానికి ఇదొక సంకేతమని తెలిపారు. ప్రజల గొంతుకను నొక్కిపట్టాలని చూసిన కూటమి శక్తులను ఎదురించి, అధికార బలాన్ని తట్టుకుని, ప్రలోభాలకు లొంగకుండా, ప్రజా పక్షాన నిలిచి పోరాడి కాంగ్రెస్ వార్డు సభ్యులు గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను నమ్మి ఓటేసి గెలిపించిన చీరాల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ూశ్రీంశీ =ముఎ – అమెరికా పౌరసత్వం వద్దు సార్.. 94 ఏళ్ల వృద్ధురాలి ఇంట్రెస్టింగ్ స్టోరీ ూఒజవతీఅంవఎవత్ మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకోలేక పోయినా, గౌరవ ప్రదమైన స్థానాలు దక్కించుకొని, ప్రతిపక్ష పాత్ర పోషించబోతున్న కాంగ్రెస్ దే చీరాలలో అసలైన నైతిక విజయమని షర్మిల పేర్కొన్నారు. చీరాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కూటమి నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు ఎండగట్టే విధంగా, అసలైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని, గెలుపొందిన మన కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు అంకితభావంతో పనిచేయాలని షర్మిల పిలుపునిచ్చారు. ఈ విజయం రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తుందని చెప్పారు. పార్టీ గతంలో ఏ విధంగా అయితే.. ప్రజలకు చేరువ అయిందో ఇప్పుడు కూడా అలానే చేరువ అవుతుందని చెప్పారు.

మావిగన్' మాయలో వైసీపీ.. భ్రమల్లోనే లీడర్లు,



అమరావతి , అమరావతి వ్యతిరేక అజెండాతో ఒకవైపు రాజకీయంగా నష్టం జరుగుతున్నా ప్రతిపక్షం వైసీపీ మాత్రం తగ్గేదేలే అంటోంది. మూడు రాజధానులకు బదులుగా తెరపైకి తీసుకువచ్చిన మావిగన్ కు ప్రజల మద్దతు ఉందని చెప్పేందుకు తాపత్రయ పడటంపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ ప్రతిపాదించిన మావిగన్ పరిధిలోని మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వైసీపీ ఘోరంగా ఓడిపోయినా జిల్లా, మండల పరిషత్ ఎన్నికల్లో కొన్నిచోట్ల పోస్టల్ బ్యాలెట్లలో ఆధిక్యం వచ్చిందంటూ సోషల్ మీడియాలో హడావుడి చేయడంపై రకరకాల చర్చ జరుగుతోంది. "మావిగన్" పరిధిలోని ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలో వీూజ ఙ్ఞూజ పోస్టల్ బ్యాలెట్లో వైసీపీ ఆధిక్యం అంటూ వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ ఎక్స్ లో చేసిన ట్వీట్ నెటిజన్ల ట్రోలింగ్ కు దారితీసింది.ూశ్రీంశీ =ముఎ – షర్మిల ఓవర్ కాన్ఫిడెన్స్ స్థానిక ఎన్నికల్లో తమ పార్టీకి ఉద్యోగుల ఆదరణ ఉందని చెప్పాలని భావించారో లేక పార్టీ ఉనికిని మరింత ఎక్కువగా చూపాలని లెక్కలు వేసుకున్నారో కానీ వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ చేసిన ట్వీట్ మాత్రం తీవ్రమైన ట్రోలింగ్ కు గురవుతోంది. ఉదయం 10.30 నిమిషాలకు ఆయన చేసిన ట్వీట్ వల్ల ఏం సాధిస్తారో చెప్పలేం కానీ, పార్టీని మరింత డ్యామేజ్ చేస్తున్నారని పరిశీలకులు చెబుతున్నారు. దీనికి కారణం నాగార్జున యాదవ్ చేసిన ట్వీట్ కు వచ్చిన కామెంట్సును ఉదహరిస్తున్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి (సి ఎం ఆర్ ఎఫ్)
చెక్కుల పంపిణీ : పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



శేరిలింగంపల్లిశేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని పలువురు అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకొనగా ముఖ్య మంత్రి సహాయ నిధి సిఎం ఆర్ఎఫ్ ద్వారా మంజూరైన 31,59,000/- ముప్పై ఒక లక్ష యాభై తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన చెక్కుల ను 130 మంది బాధిత కుటుంబాలకు మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్, నార్నె శ్రీనివాస రావు, ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి అందచేసిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 31,59,000/- ముప్పై ఒక లక్ష యాభై తొమ్మిది వేల రూపాయల ఆర్థిక సహాయానికి సంబందించిన చెక్కుల ను 130 మంది కి అందచేయడం చాలా సంతోషంగా ఉంది అని పి ఏ సి చైర్మన్ గాంధీ అన్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని, ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పి ఏ సి చైర్మన్ గాంధీ పునరుద్ఘాటించారు.

ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి కి,పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము అని బాధిత కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారబోయిన రాజు యాదవ్ ,కోనేరు ప్రసాద్, మరేళ్ళ శ్రీనివాస్, పోతుల రాజేందర్, ఎండీ ఇబ్రహీం, యెల్లం నాయుడు ,కావూరి అనిల్,మంజుల,లక్ష్మీ అఫ్రోజ్ , సల్లవుద్దిన్, యాసిన్, తదితరులు పాల్గొన్నారు.

బోయిని అనూష మహేష్
యాదవ్ జన్మదిన వేడుకలు ..





మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నేతలు..

శేరిలింగంపలి హాపీజ్ పేట్ బిజెపి కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ సందర్భంగా బోయిని అనూష మహేష్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలను మాజీ ఎమ్మెల్యే బిక్షపతి యాదవ్ తెలియజేశారు. ఈ భేటీ సందర్భంగా పరస్పరం ఆప్యాయంగా పలకరించుకుని, స్నేహపూర్వక వాతావరణంలో కొద్దిసేపు ముచ్చటించుకున్నారు.

సామాజిక, రాజకీయ రంగాల్లో ప్రముఖులతో మర్యాదపూర్వకంగా సమావేశమవుతూ పరస్పర గౌరవం, స్నేహభావం మరియు ఆత్మీయ సంబంధాలకు ప్రాధాన్యత ఇవ్వడంఅభినందనీయమని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.

బోయిని అనూష మహేష్ యాదవ్ జన్మదినం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, దేవేందర్ దాస్, అఖిల్ యాదవ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారుడ

C PI పార్టీ మేకల రవి
కుటుంబాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోవాలి.

గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.



వరంగల్ ..సిపిఐ రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యుడు మేకల రవి శివనగర్ చెందిన విద్యార్థి విభాగం నుండి క్రియాశీల రాజకీయంలోకి వచ్చి సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నో ఆందోళనలు చేసి ప్రజలపై చేసిన మైక్రో ఫైనాన్స్ దౌర్జన్యాన్ని ఎండగట్టి నిలిపివేసిన యువత తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి అనేక సార్లు జైలుకు వెళ్లిన వ్యక్తి ఇతని తల్లిదండ్రులు మాజీ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ గా ప్రతిసారి ఎలక్షన్లలో పనిచేశారు. సిపిఐ పార్టీ ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పోతులో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలుపు కు కీలక పాత్ర పోషించాడు ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాడు ప్రస్తుతం ఆయన కుటుంబ సభ్యులు ఆర్థిక సంక్షోభంలో ఉన్నారు ఇతనికి భార్య ముగ్గురు ఆడపిల్లలు వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదుకోవాలని అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ను సీఎం రేవంత్ రెడ్డి ని రాజనాల శ్రీహరి డిమాండ్ చేశారు.

ఎలక్టోరల్ క్లబ్ పోటీల్లో సాయి మెరిట్ విద్యార్థుల ప్రభంజనం


క్విజ్, వ్యాసరచన పోటీల్లో ప్రథమ బహుమతులు కైవసం.. ప్రతిభ చాటిన సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థులు

ముదిగొండ, నవంబర్ 7:

విద్యార్థుల్లో ఓటు హక్కు, ప్రజాస్వామ్య విలువలు, ఎన్నికల విధానంపై అవగాహన పెంపొందించేందుకు భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ముదిగొండ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎలక్టోరల్ క్లబ్ ఆధ్వర్యంలో క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రభంజనం సృష్టించారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన రెండు విభాగాల్లోనూ ప్రథమ బహుమతులు సాధించి తమ ప్రతిభను చాటుకున్నారు.మండల తహసీల్దార్ బాబ్జి ప్రసాద్, మండల విద్యాశాఖ అధికారి డి. రమణయ్య ఎస్ఏ తెలుగు దేవయ్య పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండలంలోని 13 పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియ, ప్రజాస్వామ్య వ్యవస్థ, రాజ్యాంగ విలువలు, పౌరుల బాధ్యతలు తదితర అంశాలపై విద్యార్థులకు క్విజ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

క్విజ్‌లో షేక్ సనకు ప్రథమ బహుమతి

పాఠశాల స్థాయి క్విజ్ పోటీలో కమలాపురం సాయి మెరిట్ హైస్కూల్‌కు చెందిన షేక్ సన ప్రథమ బహుమతి సాధించి ప్రతిభ చాటారు. జెడ్పీహెచ్ఎస్ పమ్మికి చెందిన టి. అభిరామ్ ద్వితీయ బహుమతి పొందారు. అలాగే వ్యాసరచన పోటీలో సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థిని టి. నిషిత ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకోగా, పమ్మి పాఠశాలకు చెందిన పి. కావ్యశ్రీ ద్వితీయ బహుమతి సాధించారు.ఒకే పాఠశాలకు చెందిన షేక్ సన, టి. నిషిత వేర్వేరు విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించడం విశేషం. మండలంలోని 13 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్న పోటీల్లో సాయి మెరిట్ విద్యార్థులు మొదటి స్థానాల్లో నిలవడం పాఠశాల ప్రతిభకు నిదర్శనంగా నిలిచింది. క్విజ్‌లో విషయ పరిజ్ఞానాన్ని, వ్యాసరచనలో తమ ఆలోచనా శక్తిని ప్రదర్శించి అందరి ప్రశంసలు అందుకున్నారు.




కళాశాల స్థాయి పోటీల్లోనూ విజేతలు

కళాశాల స్థాయి క్విజ్ పోటీలో ప్రభుత్వ జూనియర్ కళాశాల, ముదిగొండకు చెందిన పి. దేవిశ్రీ ప్రథమ బహుమతి సాధించగా, అంజలి ద్వితీయ బహుమతి పొందారు. వ్యాసరచన పోటీలో అదే కళాశాలకు చెందిన డి. మానస ప్రథమ స్థానంలో నిలవగా, న్యూ లక్ష్మీపురం కేజీబీవీకి చెందిన సిహెచ్. మానస ద్వితీయ బహుమతి సాధించారు.

విద్యార్థుల విజయంపై కరస్పాండెంట్ హర్షం.

సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థులు రెండు విభాగాల్లో ప్రథమ బహుమతులు సాధించడంపై పాఠశాల కరస్పాండెంట్ కందుల శంకరయ్య పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు చదువుతో పాటు ఇలాంటి విజ్ఞాన పోటీల్లోనూ పాల్గొని తమ ప్రతిభను నిరూపించుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేందుకు ఉపాధ్యాయులు నిరంతరం ప్రోత్సహించాలని తెలిపారు. ఈ విజయానికి కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులను అభినందించారు. భవిష్యత్తులోనూ విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జీపీఓలు డి. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర్లు, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, గైడ్ టీచర్లు పాల్గొన్నారు.మొత్తంగా ఎలక్టోరల్ క్లబ్ పోటీల్లో సాయి మెరిట్ హైస్కూల్ విద్యార్థులు రెండు ప్రథమ బహుమతులు సాధించడం మండలంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చదువుతో పాటు విజ్ఞాన, వ్యాసరచన పోటీల్లోనూ ముందంజలో ఉంటూ సాయి మెరిట్ విద్యార్థులు తమ విజయ పరంపరను కొనసాగిస్తున్నారు.



వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ , స్టేషన్ ఘన్ పూర్ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన

వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

వరంగల్ దీపావళి పండు గను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రజలతో పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలందరికీ వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

చెడుపై మంచి, చీకటిపై వెలుగు, అజ్ఞానంపై జ్ఞానం సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళి పండుగను జరుపుకుంటామని పేర్కొన్నారు. దీపావళి దీపాల వెలుగులు ప్రతి ఇంటా ఆనందం, ఆప్యాయత, సిరిసంపదలను నింపాలని, ప్రతి కుటుంబంలో సుఖసంతోషాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు.ఈ పర్వదినం ప్రజల జీవితాల్లో నూతన ఆశలు, సరికొత్త వెలుగులు నింపాలని, ప్రతి ఒక్కరికీ ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు కలగాలని కోరుకున్నారు. వరంగల్



పార్లమెంట్ నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ మరింత ప్రగతిపథంలో పయనించాలని ఆకాంక్షించారు.పండుగ వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకుంటూనే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని, కాలుష్యాన్ని తగ్గించేలా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారులు బాణసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు, పెద్దలు అప్రమత్తంగా ఉండి తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు.వెలుగుల పండుగ దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఉత్సాహాన్ని, సానుకూలతను నింపాలని, రాష్ట్ర ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా, సురక్షితంగా పండుగను జరుపుకోవాలని ఎంపీ డాక్టర్ కడియం కావ్య ఆకాంక్షించారు.



సమయస్ఫూర్తితో స్పందించి నిండు ప్రాణాన్ని కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బందికి.

నగదు రివార్డులతో అభినందించిన వరంగల్ సీపీ ఎన్. శ్వేత, ఐపీఎస్.

వరంగల్ హనుమకొండ కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండ్ల సింగారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన ఆర్థిక ఇబ్బందులతో మనస్తాపం చెంది, శుక్రవారం నాడు సాయంత్రం తన ఇంట్లోవాళ్లకి చెప్పకుండా బయటకు వెళ్లిపోయి, చాలా సమయం గడిచినా ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళనకు గురైన అతని భార్య డయల్ 112 ద్వారా పోలీసులకు సమాచారం అందించింది.

వెంటనే స్పందించిన కేయూ పోలీస్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, ఎస్సై శ్రావణి లు బ్లూకోల్ట్ సిబ్బంది వీరాస్వామి, తరుణ్ కుమార్‌లను అప్రమత్తం చేశారు. దీంతో బ్లూకోల్ట్ సిబ్బంది సదరు వ్యక్తి మొబైల్ ఫోన్ లొకేషన్ ఆధారంగా చింతగట్టు గ్రామ శివారులోని రైల్వే ట్రాక్ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించారు. తక్షణమే అక్కడికి చేరుకుని, రైల్వే ట్రాక్‌పై నిలబడి, ఆత్మహత్యకు ప్రయత్నిస్తున్న వ్యక్తిని గుర్తించి, అప్రమత్తంగా వ్యవహరించి ప్రాణాపాయం నుంచి కాపాడారు. అనంతరం అతడిని తన కుటుంబ సభ్యులకు అప్పగించగా వారు పోలీసులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



సమయస్ఫూర్తితో స్పందించి విలువైన ప్రాణాన్ని కాపాడిన బ్లూకోల్ట్ సిబ్బంది వీరాస్వామి, తరుణ్ కుమార్‌లను పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ అభినందించి, నగదు రివార్డులు అందజేశారు.ప్రజల ప్రాణాలు, భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ విధి నిర్వహణలో అంకితభావం, బాధ్యతాయుతంగా పనిచేసే పోలీస్ సిబ్బందిని ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ పేర్కొన్నారు.

మానసిక వికలాంగ చిన్నారులతో దీపావళి వేడుకలు జరుపుకున్న

వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.ఎమ్మెల్యే కడియం శ్రీహరి.

దీపావళి సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి ను కలసి శుభాకాంక్షలు తెలిపిన.

మానసిక దివ్యాంగ చిన్నారులు.



వరంగల్ దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని హనుమకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన మానసిక దివ్యాంగ చిన్నారులతో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు దీపావళి వేడుకలు జరుపుకున్నారు. ఈరోజు హనుమకొండ కనకదుర్గ కాలనీలోని వారి నివాసంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరిని చిన్నారులు కలిసి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య ,ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు చిన్నారులను ఆప్యాయంగా పలకరించారు. చిన్నారులకు స్వయంగా స్వీట్లు తినిపించి దీపావళి శు భాకాంక్షలు తెలిపారు.

ప్రత్యేక విద్యార్థుల ప్రతిభకు వరంగల్ సీపీ ప్రోత్సాహం.

హ్యాండ్‌మేడ్ వస్తువుల కొనుగోలు.



వరంగల్ హనుమకొండ బాలసముద్రంలోని మల్లికాంబ మనోవికాస కేంద్రానికి చెందిన ప్రత్యేక విద్యార్థులు, కేంద్రం వ్యవస్థాపకురాలు రామలీల, ఈసీ సభ్యుడు కల్యాణ్‌తో కలిసి హనుమకొండ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రత్యేక స్టాల్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత, ఐపీఎస్ గారు స్టాల్‌ను సందర్శించి, ప్రత్యేక విద్యార్థులు స్వయంగా తయారుచేసిన హ్యాండ్‌మేడ్ వస్తువులను కొనుగోలు చేశారు. విద్యార్థుల సృజనాత్మకత, నైపుణ్యాలను అభినందిస్తూ వారిని ప్రోత్సహించారు. ప్రత్యేక విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రత్యేక విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేసి, దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ, వారి ప్రతిభను ప్రోత్సహించడం ఆనందంగా ఉందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (పరిపాలన) రాయల ప్రభాకర్ రావు, ఎ ఆర్ అడిషనల్ డీసీపీ సురేష్, ఆర్ఐ (అడ్మిన్) సర్జన్ రాజ్, వెల్ఫేర్ ఆర్ఐ సతీష్, ఆర్ఐ శ్రీధర్ , మల్లికాంబ మనోవికాస కేంద్రం సిబ్బంది ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రసాయన శాస్త్ర జాతీయ సదస్సు బ్రోచర్‌ను ఆవిష్కరించిన కేయూ వీసీ.

వరంగల్ హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్



కళాశాల రసాయన శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో డిసెంబర్ 29, 30 తేదీలలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ సదస్సు బ్రోచర్‌ను శనివారం కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపకులపతి మాట్లాడుతూ జాతీయ సదస్సులు పరిశోధనాత్మక ఆలోచనల మార్పిడికి, నూతన శాస్త్రీయ ఆవిష్కరణలకు వేదికలుగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డీ ఆచార్య వెంకట్రాంరెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, ప్రొఫెసర్లు వాసుదేవరెడ్డి, హనుమంతు, మల్లికార్జున్ రెడ్డి, డాక్టర్లు శ్రీదేవి, ఫిరోజ్, మమత, ఉష, వాణిదేవి, సబిత జోష్న, డాక్టర్ దేవేందర్, సతీష్, ఆచార్య రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

32వ డివిజన్‌లో మలేరియా నివారణకు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం.

సామూహిక పారిశుద్ధ్య పనులు.

వరంగల్ వరంగల్ నగరంలోని 32వ డివిజన్ పరిధిలో మలేరియా, డెంగ్యూ తదితర కాలానుగుణ వ్యాధుల నివారణలో భాగంగా గ్రేటర్ వరంగల్ నగరపాలక సంస్థ మలేరియా విభాగం సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు.ఎస్ఆర్ఆర్ తోట, పుట్నాల మిల్లు, గౌట్ ఉన్నత పాఠశాల, భగత్ నగర్, ఏకలవ్య కాలనీ, గద్దె గుండ్లు, బండి వారి వీధి, కోయవాడ, జ్యోతి కాలనీ, నాని గార్డెన్, బీరన్నకుంట, లక్ష్మీనగర్, అంబేద్కర్ భవన్, బీఆర్ నగర్, రాజీవ్ నగర్ తదితర ప్రాంతాల్లో సామూహిక పారిశుద్ధ్య పనులు చేపట్టి దోమల లార్వా నివారణ చర్యలు నిర్వహించారు. కాలువల్లో దోమల నివారణ మందును పిచికారీ చేశారు.ఈ సందర్భంగా 32వ డివిజన్ మాజీ కార్పొరేటర్ పల్లం పద్మారవి గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పల్లం రవి మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలు కాలానుగుణ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పాత కుండలు, కొబ్బరి బొండాలు, నీటి తొట్టెలు, చల్లబరిచే పరికరాలు తదితర వస్తువుల్లో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.నీరు నిల్వ ఉండటం వల్ల దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని తెలిపారు. చిన్నపాటి జ్వరం వచ్చినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే ఆసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకొని తగిన చికిత్స పొందాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. దోమల నివారణకు కాలువల్లో మందు పిచికారీ చేయడంతో పాటు సాయంత్రం వేళల్లో దోమల నివారణకు పొగమందు పిచికారీ కార్యక్రమం కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజలు, నగరపాలక సంస్థ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఆరోగ్యకరమైన వాతావరణాన్ని ఏర్పరచుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: జీవశాస్త్ర నిపుణురాలు డాక్టర్ రజనీ, ఆరోగ్య తనిఖీ అధికారి మధుకర్, ఆరోగ్య సహాయకుడు పెండ్యాల బాబు, మలేరియా విభాగం సిబ్బంది శనిగరపు శ్యామ్, కంటివాడ బాబురావు,



కొడగాని దేవేందర్, గడ్డం అనిల్, బండి సాంబమూర్తి, గద్దల బాబు, మేకల రాజు, దడిపల్లి ప్రదీప్ కుమార్, చిరంజీవి, గద్దల ప్రదీప్ బాబు, పిండి రాజు, ఇల్లందుల పుష్ప, పోలేపాక రాకేష్, దేశపాక శశికుమార్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

చిన జీయర్ స్వామివారి తిరునక్షత్ర మహోత్సవ కరపత్ర. ఆవిష్కరణ

వరంగల్
స్థానిక శ్రీ భూ నీలా సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ త్రిదండి రామానుజ చిన్న జీయర్ స్వామి మంగళ శాసనములతో స్వామీ వారి 70 వ తిరునక్షత్రము సందర్భంగా వారి ఆదేశానుసారం వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారిచే సత్సంగంలో భాగంగా శ్రీ విష్ణు సహస్ర నామ పారాయణము వికాస తరంగిణి భక్తులతో భక్తి శ్రద్దలతొ శ్రీ విష్ణుసహస్రనామ పారాయణం అనంతరం తిరుప్పావై నాలుగవ పాశురము 11 సార్లు పారాయణం చేస్తూ అధిక వర్షభావం కోసమై పారాయణములు అర్చక స్వామి రామానూజాచార్య వారిచే భక్తులచే పారాయణం జరిపించడం జరిగినది, వరుణ దేవుడికి పసుపు కుంకుమలు, కొబ్బరికాయ కొట్టి వరుణ దేవుణ్ణి ఆరాదించడం వర్షాలు విరివిగా వర్షములు పడాలని వరుణ దేవునికి మొక్కులు చెల్లించి సంకల్పం చేశినారు, ఈ కార్యక్రమములో వికాస



తరంగిణి కార్యకర్తలు, మహిళలు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు చివరగా యతీంద్ర సప్తతి స్వామి వారి తిరునక్షత్ర కరపత్ర ఆవిష్కరణ ఆలయ కమిటీ విటి సభ్యులచే ఆవిష్కరణ జరిగింది, ఈ సందర్భంగా మాట్లాడుతూ 8 తేదీ ఆదివారం నుండి గురువారం 12 వ తేదీ వరకు ఐదు రోజులు ముచ్చింతల్ లో ఆధ్యాత్మిక సంస్కృతి, భజనలు కోలాటాలు, యజ్ఞ హోమాది క్రతువులు జరుగుతాయి, కావున అక్కడికి వెళ్లడం స్వామి వారికి స్వయంగా శుభాకాంక్షలు తెలపి మంగళషాషనాలతో రావడం మన అదృష్ట బాగ్యమని బాధ్యులు రంగనాధస్వామి తెలిపారు మహిళ సభ్యుల సలహాలు సూచనలు తీసుకొని పై ఆధ్యాత్మ లో అందరము భాగస్వాములు కావాలని ఎర్ర జగన్మోహన్ రెడ్డి అందరికి తెలిపారు... కార్యక్రమం లో కార్యదర్శి వెంశెట్టి. శ్రీనివాస్, మహిళలు బృందం సభ్యులు పాల్గొన్నారు.

డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతున్న చిన్నారి సయ్యదా అలీజా ఖాద్రిని పరామర్శించిన

కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రజనాల శ్రీహరి.

వరంగల్ డెంగ్యూ జ్వరంతో గత ఐదు రోజులుగా వరంగల్‌లోని ఎంజీఎం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఏఐవైఎఫ్ (ూ×ఖీ) జాతీయ కార్యదర్శి డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి కుమార్తె సయ్యదా అలీజా ఖాద్రిని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రజనాల శ్రీహరి శనివారం పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన ఎంజీఎం ఆసుపత్రికి చేరుకుని డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి, వారి కుటుంబ సభ్యులను కలుసుకుని చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి వైద్యులు అందిస్తున్న చికిత్స వివరాలను కూడా తెలుసుకున్నారు. అనంతరం చిన్నారి సయ్యదా అలీజా ఖాద్రిని స్వయంగా కలిసి ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ఇంటికి చేరుకోవాలని ఆకాంక్షించారు.చిన్నారి అనారోగ్యానికి గురికావడం పట్ల రజనాల శ్రీహరి ఆవేదన వ్యక్తం చేస్తూ, ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి తన సంఘీభావం, మద్దతు తెలియజేశారు. చిన్నారి త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ సయ్యద్ వలి ఉల్లా ఖాద్రి



కుటుంబ సభ్యులు తమను పరామర్శించి, ధైర్యం చెప్పి, ఆప్యాయతతో పలకరించిన రజనాల శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపిన కమిషనర్ టి. వెంకన్న.

వరంగల్ దీపావళి పర్వదినాన్ని పురస్కరిం చుకుని జీడబ్ల్యూఎంసీ కమిషనర్ టి. వెంకన్న నగర ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి, చీకటిపై వెలుగు సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సుఖసంతోషాలు, శాంతిసౌ భాగ్యాలు, నూతన వెలుగులు నింపాలని ఆకాంక్షిం చారు. ప్రజలందరూ పండుగను ఆనందోత్సా హాలతో, శాంతియుత వాతావరణంలో, తగిన జాగ్రత్తలు పాటిస్తూ జరుపుకోవాలని కోరారు.



జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో టిడిపి ఘన విజయం

● అభ్యర్థులకు అభినందనలు కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపిన
● శ్రీకాకుళం తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు మొదలవలస రమేష్



శ్రీకాకుళం (నవంబర్ 07) జిల్లాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో విజయం సాధించిన అభ్య ర్థులందరికీ శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ తరఫున హృదయ పూర్వక అభినం దనలు, ధన్యవాదాలు తెలియజేస్తున్న శ్రీకాకుళం జిల్లా తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు మొదలవలస రమేష్ ఈ సందర్భంగా ఆయన ఓ పత్రిక ప్రకటనంగా శనివారం మాట్లాడుతూ పార్టీని నమ్ముకుని, పార్టీ విజయమే లక్ష్యంగా అహర్నిశలు కష్టపడి పనిచేసిన ప్రతి నాయకుడికి, కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఎన్నికల సమయంలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త సేవలు మరువలేనివి.

ఈ విజయానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలు, ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేసారు.

రక్షించాల్సిన పోలీసులే.. భక్షిస్తుంటే ఎలా?



గుంటూరు: వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్సీ అప్పిరెడ్డిపై అక్రమ కేసు దుర్మార్గమైన చర్య అంటూ మాజీ మం?త్రి, వైఎస్సార్‌సీపీ నేత అంబటి రాంబాబు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వెంగళాయపాలెం బ్యాలెట్ బాక్స్ మాయం చేయాలని అధికారులు చూశారు. అధికారులు బ్యాలెట్ బాక్స్‌లు మాయం చేయడాన్ని వైఎస్సార్‌సీపీ నేతలు అడ్డుకున్నారు. న్యాయం కోసం ధర్నా చేస్తున్న అప్పిరెడ్డి సహా వైఎస్సార్‌సీపీ నేతలపై లాఠీచార్జ్ చేశారు" అని అంబటి రాంబాబు ధ్వజమెత్తారు."బ్యాలెట్ బాక్స్‌లు తీసుకెళ్లే అధికారి డెకాయిట్టా..? ధర్నా చేసినవారా?. పోలీసులు రక్షణలో టీడీపీ నేతలు, అధికారులు దౌర్జన్యం చేస్తున్నారు. లేళ్ల అప్పిరెడ్డి మీద టీడీపీ నేతలు చాలా కక్షపెట్టుకున్నారు. అన్యాయాలను అడ్డుకుంటే అక్రమ కేసులు పెడుతున్నారు. లేళ్ల అప్పిరెడ్డి అక్రమ అరెస్ట్‌ను ప్రజాస్వామ్యవాదులు ఖండించాలి. దోపిడీ చేస్తున్నవారికి రక్షణ, దోపిడీ అడ్డకుంటే శిక్షా?. రక్షించాల్సిన పోలీసులే.. భక్షిస్తుంటే ఏం చేయాలి?. రాష్ట్రంలో ప్రజలే ఆయుధాలు పట్టుకోవాల్సిన పరిస్థితి వస్తుంది." అని అంబటి వ్యాఖ్యానించారు.పెట్రోలు బాంబులు వేస్తున్నా పోలీసులు అడ్డుకోవడం లేదు. టీడీపీ నేతలు, అధికారులు, పోలీసులు కలిసిపోయారు. న్యాయబద్ధంగా పోలింగ్ జరగడం లేదని.. ప్రజలు కూడా ఓటు వేయడానికి రావడం లేదు. ఏలేశ్వరంలో సైకిల్ గుర్తు మీద గుద్దిన బ్యాలెట్‌లను అధికారులే కలిపేశారు. బ్యాలెట్ బాక్స్ ఏమైనా కూరగాయల బుట్ట అనుకుంటున్నారా?. బ్యాలెట్ బాక్స్‌తీసుకెళ్లడానికి పీవో ఎవరు?. బ్యాలెట్ బాక్స్ దొంగతనం చేసిన పీవోను సస్పెండ్ చేయాలి" అని లేళ్ల అప్పిరెడ్డి డిమాండ్ చేశారు.

'వైఎస్సార్‌సీపీ గెలిస్తే ప్రకటించరా..?'

శ్రీ సత్యసాయి జిల్లా: అధికారాన్ని అడ్డుపెట్టుకుని కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకాలపై జిల్లాలోని ధర్మవరంలో మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్‌సీపీ నేత కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి నిరసన చేపట్టారు. తాడిమర్రి మండలంలో వైఎస్సార్‌సీపీ గెలిచిన ఎంపీటీసీ స్థానాలను ప్రకటించకుండా ఎన్నికల అధికారులు కాలయాపన చేస్తున్నారు. టీడీపీ నేతల ఒత్తిడితో వైఎస్సార్‌సీపీ గెలుపును అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. తాడిమర్రి మండలంలో వైఎస్సార్‌సీపీ గెలిచిన స్థానాలను రీ కౌంటింగ్ చేయాలంటూ టీడీపీ నేతలు ఒత్తిడి తెస్తున్నారు. దీంతో ఎన్నికల అధికారులు ఫలితాలు ప్రకటించకుండా కూటమి నేతలకు అండగా నిలుస్తున్నారు. మరొకవైపు వైఎస్సార్ సీపీ కౌంటింగ్ ఏజెంట్లను బయటకు పంపి మరీ రీకౌంటింగ్‌కు పట్టుబడుతున్నారు. దీనిపై కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే ధర్మవరం ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నా చేసేందుకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకున్నారు. దీంతో రోడ్డుపైనే కేతిరెడ్డి నిరసన వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ గెలిస్తే ప్రకటించరా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.గోరంట్ల మాధవ్ ఆందోళన

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి ఎమ్పీటీసీ స్థానంలో వైఎస్సార్ సీపీ అభ్యర్థి విజయం సాధించారు. అయితే టీడీపీ అభ్యర్థి రీకౌంటింగ్ కోరడంతో వైఎస్సార్‌సీపీ కౌంటింగ్ ఏజెంట్లను బయటకు పంపారు.దీన్ని నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఆందోళన చేపట్టారు. వైఎస్సార్‌సీపీ ఏజెంట్లను బయటకు పంపి రీ కౌంటింగ్ ఎలా చేస్తారని నిరసన చేపట్టారు.

ఈ క్రమంలో పోలీసులతో ఆయన్ను అక్కడి నుంచి పంపే యత్నం చేయగా, దీన్ని గోరంట్ల ఖండించారు. టీడీపీ అరాచకాలకు ఇదొక పరాకాష్ట అంటూ మండిపడ్డారు.

సుందర శ్రీకాకుళమే లక్ష్యం

●నగర అభివృద్ధికి ఏడు సంకల్పాలు
●క్రీడాకారులు, వాకర్స్, సీనియర్ సిటిజన్స్‌తో దానేటి దంపతుల ఆత్మీయ కలయిక
●ఆర్ట్స్ కళాశాలలో మరుగుదొడ్లు, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి హామీ
●గుడ్ మార్నింగ్ దానేటి పేరిట వినూత్న కార్యక్రమం

శ్రీకాకుళం(నవంబర్ 07):-
శ్రీకాకుళం నగర అభివృద్ధికి ఏడు సంకల్పాలు పేరిట ప్రణాళికలు సిద్ధం చేశామని సుందర శ్రీకాకుళం నిర్మాణమే తమ ముందున్న లక్ష్యమని జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్, జనసేన పార్టీ మేయర్ అభ్యర్థి పోటీ చేయబోయే దానేటి రాధారాణి అన్నారు. శనివారం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానాల్లో దానేటి దంపతులు క్రీడాకారులకు, వాకర్స్, సీనియర్ సిటిజన్స్‌ను కలుసుకుని తమ ఆత్మీయతను పంచుకున్నారు. ఈ సందర్భంగా దానేటి దంపతులు మాట్లాడుతూ శ్రీకాకుళం నగరంలో ఎన్నికలు నిర్వహించక పోవడంతో అభివృద్ధి పూర్తి కుంటుపడిందని అన్నారు. క్రీడాకారులకు సరైన క్రీడా మైదానం కూడా లేకపోవడంతో అనుకున్న లక్ష్యాలను సాధించలేక పోతున్నారని తెలిపారు. సిక్కోలు క్రీడాకారులకు అనువైన క్రీడామైదానం నిర్మాణం చేపట్టి వారిని జాతీయస్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దాలన్నదే తమ అభిమతం అన్నారు. ఆర్ట్స్ కళాశాల మైదానంలో సరైన వాకింగ్ ట్రాక్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజలకు అనువైన వాకింగ్ ట్రాక్ నిర్మాణం చేపడతామని హామీనిచ్చారు. వీటితో పాటు మరుగుదొడ్ల నిర్మాణం త్వరలోనే చేపడతామని చెప్పారు. ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పవన్‌కళ్యాణ్‌ల ఆశయ సాధనలో భాగంగా జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికి సురక్షితమైన తాగునీటిని అందజేస్తామని తెలిపారు. ఏడు రోడ్ల కూడలిలో ఉన్న మైదానం చుట్టూ అపరిశుభ్ర వాతావరణం నెలకొంటోందని ఆ ప్రాంగణంతో పాటు చుట్టూ ఆధునీకరించి మొక్కలు నాటడం ద్వారా కొత్త రూపు తీసుకు రావచ్చని చెప్పారు. దానికి సాంస్కృతిక వేదికగా వినియోగించుకోవాలన్న ఆలోచన ఉందన్నారు. ప్రజల్లో సంతోషం నిండేలా వారంలో ఒక రోజు హ్యాపీ సండే కార్యక్రమాన్ని కొనసాగిస్తామన్నారు.



అదే విధంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆలోచనా విధానాలకు అనుగుణంగా ప్రతీ డివిజన్ జనవాణి కార్యక్రమం చేపడతామని చెప్పారు. తమ సమస్యలను ప్రజాప్రతినిధులకు ప్రజలు చెప్పుకునేలా జవాబుదారీతనంతో పాలన సాగిస్తామని వివరించారు. కార్యక్రమంలో స్టార్ వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు గేదెల ఇందిరాప్రసాద్, అధ్యక్షులు శాసపు జోగినాయుడు, వనిత వాకర్స్ క్లబ్ అధ్యక్షులు గేదెల లక్ష్మీ, జనసేన నాయకులు గురుప్రసాద్ గౌడ్, నవీన్, కాకర్ల ప్రదీప్, మనోజ్, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

జనసేనకు పెరుగుతున్న ప్రజాబలం

●మద్దిల కృష్ణ తేజ ఆధ్వర్యంలో భారీగా జనసేన పార్టీలోకి చేరిక
●కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానం
●ప్రతి జనసైనికుడికి సముచిత గుర్తింపు, అవకాశాలు కల్పిస్తాం
●ప్రముఖ వైద్యులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్





శ్రీకాకుళం (నవంబర్ 07):- నగరంలోని స్థానిక ఆదివారం పేట, బలగ మెట్టు, బుచ్చి పేట ప్రాంతాలకు చెందిన సుమారు వందమంది మద్దిల కృష్ణ తేజ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో శనివారం చేరారు. శ్రీకాకుళంలోని జనసేన పార్టీ కార్యాలయంలో ప్రముఖ వైద్య నిపుణులు, జనసేన నాయకులు డాక్టర్ దానేటి శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నూతనంగా పార్టీలో చేరిన వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా డాక్టర్ దానేటి శ్రీధర్ మాట్లాడుతూ ఆదివారం పేట ప్రాంతానికి రాబోయే రోజుల్లో మంచి రోజులు రానున్నాయని ధీమా వ్యక్తం చేశారు. కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రజలందరినీ కలుపుకొని ముందుకు సాగుతున్న పార్టీ జనసేన అని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలు, అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో ప్రజలు పార్టీలో చేరడం ఆనందంగా ఉందన్నారు. జనసేనలో ప్రతి ఒక్కరికీ సమాన గౌరవం ఉంటుందని, పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి జనసైనికుడికి తగిన గుర్తింపు, అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పాలనలో పారదర్శకత, ప్రజా సమస్యల పరిష్కారమే జనసేన పార్టీ ప్రధాన లక్ష్యాలని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా నాయకులు, కార్యకర్తలు బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. పదవులు, అవకాశాలు కొందరికే పరిమితం కాకుండా పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి ఒక్కరికీ ప్రాధాన్యత కల్పిస్తామని స్పష్టం చేశారు. అనంతరం మద్దిల కృష్ణ తేజ మాట్లాడుతూ జనసేన పార్టీపై ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని అన్నారు. ఆదివారం పేట, బలగ మెట్టు, బుచ్చి పేట ప్రాంతాల్లో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్తూ మరింతమందిని జనసేన కుటుంబంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే తమ లక్ష్యమన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కలుపుకొని ముందుకు సాగుతూ, కార్యకర్తల కష్టానికి తగిన గుర్తింపు వచ్చేలా పనిచేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నూతనంగా పార్టీలో చేరిన నాయకులు మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని, ప్రజల మధ్య ఉంటూ పవన్ కళ్యాణ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఫారెస్ట్ డవలప్‌మెంట్ డైరక్టర్ గేదెల చైతన్య, జనసేన నాయకులు గురుప్రసాద్ గౌడ్,కొండా ఉదయ్,ప్రదీప్, తురుపూరు నవీన్,మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్ల లెక్కింపు

-- జిల్లా వ్యాప్తంగా ఆరు కౌంటింగ్ కేంద్రాల్లో సజావుగా కొనసాగుతున్న ప్రక్రియ
-- కౌంటింగ్ కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్
-- విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులకు అనుమతి లేదు
-- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు



కర్నూలు, :కర్నూలు జిల్లావ్యాప్తంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది. జిల్లాలో ఏర్పాటు చేసిన ఆరు కౌంటింగ్ కేంద్రాల్లో పటిష్ట పోలీసు భద్రత మధ్య కౌంటింగ్ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం కర్నూలు నగరంలోని బి. క్యాంపులో ఉన్న సిల్వర్ జూబ్లీ ప్రభుత్వ కళాశాల, ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లను సమీక్షించి, పోలీసు అధికారులకు పలు సూచనలు చేశారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు.

అనంతరం మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కర్నూలులో రెండు, ఎమ్మిగనూరులో ఒకటి, ఆదోనిలో ఒకటి, పత్తికొండలో ఒకటి, ఆలూరులో ఒకటి చొప్పున మొత్తం ఆరు కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు ప్రశాంతంగా కొనసాగుతోందని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని, నిరంతరం పర్యవేక్షిస్తున్నామని చెప్పారు.

144 సెక్షన్ అమల్లో...

ఉదయం ప్రారంభమైన పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు దాదాపు పూర్తయిందని, అన్ని కేంద్రాల్లో సాధారణ ఓట్ల లెక్కింపు సజావుగా కొనసాగుతోందన్నారు. కౌంటింగ్ కేంద్రాల పరిసరాల్లో 100 మీటర్ల పరిధిలో 144 సెక్షన్ అమల్లో ఉందని, ఎన్నికల అధికారుల అనుమతి పొందిన అభ్యర్థులు, కౌంటింగ్ ఏజెంట్లకు మాత్రమే కేంద్రాల్లోకి ప్రవేశం ఉంటుందని స్పష్టం చేశారు.

ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, ఊరేగింపులు నిర్వహించరాదని ఎస్పీ హెచ్చరించారు. ఎన్నికల నిబంధనలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘనలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు పోలీసు బలగాలను మోహరించడంతోపాటు సీసీటీవీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసేలా ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, అభ్యర్థులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఈ పరిశీలనలో కర్నూలు డీఎస్పీ రాఘవేంద్ర, సీఐలు మధుసూదన్ రావు, చంద్రబాబునాయుడు, శేషయ్య, తబ్రేజ్, పలువురు ఎస్సైలు పాల్గొన్నారు.



గ్యాప్-డౌన్ నష్టాల నుంచి లాభాల్లోకి..

ముంబై, మే 4: అంతర్జాతీయ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో ఇవాళ (గురువారం) భారీ నష్టాలతో (+ఖజూ–ుశీఎఅ ాజూవఅ) ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు.. తర్వాత అద్భుతమైన రీబౌండ్ సాధించాయి. ఉదయం ప్రారంభంలో సెన్సెక్స్ దాదాపు 490 పాయింట్లు, నిఫ్టీ 130 పాయింట్ల వరకు నష్టపోయినప్పటికీ, తక్కువ స్థాయిల దగ్గర లభించిన బలమైన కొనుగోళ్ల మద్దతుతో సూచీలు నష్టాల నుంచి లాభాల్లోకి మళ్లాయి.ఉదయం 10:28 గంటల సమయానికి నిఫ్టీ 50 (టీఱట్ఎ 50) గత ముగింపు (23,405.60) కంటే 23.40 పాయింట్లు (0.10%) లాభపడి 23,429.00 వద్ద ట్రేడవుతోంది. సెన్సెక్స్ (ూవఅంవజఅ) గత ముగింపు (74,346.17) నుంచి 123.51 పాయింట్లు (0.17%) పెరిగి 74,469.68 వద్ద కొనసాగుతోంది. అమెరికా–ఇరాన్ ఉద్రిక్తతల కారణంగా అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర బ్యారెల్‌కు 97 డాలర్లకు చేరడం కూడా మార్కెట్లపై ఈ ఉదయం ప్రభావం చూపింది. దీంతో మన మార్కెట్లు కూడా ఉదయం 9:15 గంటలకు భారీ నష్టాలతో ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. నిఫ్టీ ఒక దశలో 23,247 స్థాయికి పడిపోయింది.

నిన్నటి ఐటీ రంగ షేర్ల పతనం తర్వాత, ఈరోజు తక్కువ ధరల వద్ద లార్జ్ క్యాప్ షేర్లలో ఇన్వెస్టర్లు కొనుగోళ్లకు మొగ్గు చూపారు. ముఖ్యంగా హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, ఎస్‌బీఐ వంటి హెవీవెయిట్ బ్యాంకింగ్ షేర్లు మార్కెట్‌ను నిలబెట్టాయి. నిఫ్టీ తన కీలక సపోర్ట్ లెవెల్ అయిన 23,200 – 23,250 జోన్‌ను విజయవంతంగా డిఫెండ్ చేసుకుని, తిరిగి 23,400 మార్కును అధిగమించగలిగింది. శుక్రవారం (జూన్ 5) రాబోయే ఆర్బీఐ మానిటరీ పాలసీ (=దీ× వీూజ) నిర్ణయాల కంటే ముందే మార్కెట్ ఈ రకమైన రికవరీ సాధించడం విశేషం. అయితే, గం. 11 తర్వాత మళ్లీ సెన్సెక్స్, నిఫ్టీ సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాడుతున్నాయి.

ఈ రోజు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




పేద, మధ్య తరగతి వారికి ఊరట కలిగించే విధంగా వారం రోజుల నుంచి బంగారం ధరలు తగ్గుతూ వస్తున్నాయి. ఈ రోజు 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారంపై 110 రూపాయలు.. 22 క్యారెట్లపై 100 రూపాయలు.. 18 క్యారెట్ల బంగారంపై 90 రూపాయలు తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల స్వచ్ఛమైన 24 క్యారెట్ల బంగారం 1,56,110 రూపాయల వద్ద.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం 1,43,100 రూపాయల వద్ద.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం 1,17,080 రూపాయల వద్ద ట్రేడ్ అవుతోంది. ప్రముఖ నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర ఇలా (10 గ్రాములు)హైదరాబాద్: రూ.1,56,110

అమరావతి: రూ.1,56,110
విజయవాడ: రూ.1,56,110
విశాఖపట్నం: రూ.1,56,110
రాజమండ్రి: రూ.1,56,110
అనంతపురం: రూ.1,56,110
వరంగల్: రూ.1,56,110
ఖమ్మం: రూ.1,56,110
కడప: రూ.1,56,110

భారీగా తగ్గిన వెండి ధరలు..
ఈ రోజు(గురువారం) వెండి ధరలు భారీగా తగ్గాయి. 100 గ్రాములపై 500 రూపాయలు.. కేజీ వెండిపై 5 వేల రూపాయలు తగ్గింది. గుడ్‌రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం ఉదయం 10 గంటల సమయంలో హైదరాబాద్ మార్కెట్‌లో 100 గ్రాముల వెండి 28,500 రూపాయల దగ్గర.. కేజీ వెండి 2,85,000 దగ్గర ట్రేడ్ అవుతోంది.

పాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కొత్త అడుగు.

నూతన ఔషధంతో రెట్టింపైన జీవన కాలం..



ఇటీవలి కాలంలో ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో పెద్దగా పురోగతి కనిపించకపోవడంతో ఈ వ్యాధిని ఎదుర్కొంటున్న రోగులకు కొత్త ఆశలు చాలా అరుదుగా లభించాయి. అయితే తాజాగా నిర్వహించిన ఒక అంతర్జాతీయ అధ్యయనం ఫలితాలు వైద్య రంగంలో ఆశాజనక సంకేతాలను పంపించాయి. డారాక్సాన్‌రాసిబ్ అనే ప్రయోగాత్మక ట్యాబ్లెట్ అధునాతన దశలో ఉన్న ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ రోగుల జీవితకాలాన్ని గణనీయంగా పెంచగలుగుతుందని పరిశోధకులు వెల్లడించారు. ఈ ఔషధం క్యాన్సర్ కణాల పెరుగుదలకు కారణమయ్యే ఖ=ూూ అనే జన్యు మార్పు చెందిన ప్రోటీన్‌ను లక్ష్యంగా చేసుకుని పనిచేస్తుంది. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ కేసుల్లో 90 శాతానికి పైగా ఈ ప్రోటీన్ కీలక పాత్ర పోషిస్తుండగా, దాన్ని లక్ష్యంగా చేసుకునే సమర్థవంతమైన చికిత్సను అభివృద్ధి చేయడం దశాబ్దాలుగా సవాలుగానే ఉంది.

500 మందిపై అధ్యయనం..

మెటాస్టాటిక్ ప్యాంక్రియాటిక్ క్యాన్సర్‌తో బాధపడుతున్న 500 మంది రోగులపై నిర్వహించిన అధ్యయనంలో, ఒక వర్గానికి డారాక్సాన్‌రాసిబ్ ట్యాబ్లెట్లను ఇవ్వగా, మరొక వర్గానికి అదనపు కీమోథెరపీ అందించారు. గత చికిత్సలకు స్పందించడం ఆపేసిన రోగులనే ఈ పరిశోధనలో ఎంపిక చేశారు. అధ్యయనం ప్రకారం, డారాక్సాన్‌రాసిబ్ తీసుకున్న రోగులు సగటున 13.2 నెలలు జీవించగా, కీమోథెరపీ పొందిన రోగులు 6.7 నెలలు మాత్రమే జీవించారు. అంటే ఈ కొత్త ఔషధం జీవనకాలాన్ని దాదాపు రెండింతలు పెంచినట్లు గుర్తించారు. ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ చికిత్సలో కీమోథెరపీపై ఇంత స్పష్టమైన ఆధిక్యం చూపిన తొలి ఔషధంగా ఇది నిలిచింది. ఈ ట్యాబ్లెట్లను తీసుకున్న రోగుల్లో కణతుల పరిమాణం తగ్గడంతోపాటు నొప్పి కూడా తగ్గినట్లు పరిశోధకులు తెలిపారు. అంతేకాకుండా, వారి జీవన నాణ్యత మెరుగుపడిందని, చికిత్సను ఎక్కువకాలం కొనసాగించగలిగారని వెల్లడించారు. పరిశోధన విశ్లేషణ పూర్తయ్యే సమయానికి కూడా పలువురు రోగులు ఈ ఔషధాన్ని కొనసాగిస్తుండడం గమనార్హం.

కీమో సైడ్ ఎఫెక్ట్స్ కన్నా తక్కువే..

అయితే ఈ ఔషధం పూర్తిస్థాయి నివారణను అందించకపోయినా, దాని ప్రభావం కాలక్రమేణా తగ్గిపోయే అవకాశం ఉందని పరిశోధకులు పేర్కొన్నారు. అయినప్పటికీ, ప్రస్తుతం అందుబాటులో ఉన్న చికిత్సలతో పోలిస్తే దీన్ని ఒక ముఖ్యమైన ముందడుగుగా భావిస్తున్నారు. డారాక్సాన్‌రాసిబ్ వాడకంలో ప్రధానంగా చర్మంపై తీవ్రమైన దద్దుర్లు, నోటి పుండ్లు వంటి దుష్ప్రభావాలు కనిపించాయి. అయితే తీవ్రమైన కీమోథెరపీ దుష్ప్రభావాలతో పోలిస్తే ఇవి తక్కువగా ఉన్నాయని అధ్యయనం సూచించింది. ఈ పరిశోధనకు ఔషధ తయారీ సంస్థ రివల్యూషన్స్ మెడిసిన్స్ నిధులు సమకూర్చింది.

సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతున్న ఆరోగ్య పద్ధతులను ఫాలో అవుతున్నారా.. అయితే జాగ్రత్త..

సోషల్ మీడియా యుగంలో ఆరోగ్యానికి సంబంధించిన చిట్కాలు, ట్రెండ్‌లు, తక్షణ ఫలితాలు ఇస్తాయనే వాదనలు విపరీతంగా పెరిగాయి. ముఖ్యంగా జీర్ణవ్యవస్థ ఆరోగ్యం లేదా గట్ హెల్త్‌కు సంబంధించిన అనేక సలహాలు సోషల్ మీడియా వేదికలపై వైరల్ అవుతున్నాయి. అయితే వాటిలో ప్రతి ట్రెండ్‌కు శాస్త్రీయ ఆధారాలు ఉండవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇంటర్నెట్‌లో విస్తృతంగా ప్రచారం పొందుతున్న కొన్ని గట్ హెల్త్ ట్రెండ్‌లు వాస్తవానికి ప్రయోజనాల కంటే సమస్యలను ఎక్కువగా కలిగించే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం చాలామంది ఫైబర్ మ్యాక్సింగ్ పేరుతో ఒకేసారి అధిక మొత్తంలో ఫైబర్ తీసుకోవడం ప్రారంభిస్తున్నారు. సైలియం, ఇన్యులిన్, చియా గింజలు వంటి ఫైబర్ అధికంగా ఉండే పదార్థాలను ఒకే స్మూతీలో కలిపి తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని భావిస్తున్నారు. అయితే ఒక్కసారిగా అధిక ఫైబర్ తీసుకోవడం వల్ల కడుపు ఉబ్బరం, గ్యాస్, జీర్ణ సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. గట్ మైక్రోబయోమ్ కొత్త ఆహార మార్పులకు అలవాటు పడేందుకు సమయం అవసరం. అందుకే ఫైబర్ మోతాదును క్రమంగా పెంచుకోవడం మంచిది.

పచ్చి పాలు వద్దు..

మరోవైపు ప్రతి వంటకాన్ని బీఫ్ టాలోలో వండే అలవాటు కూడా సోషల్ మీడియాలో ప్రాచుర్యం పొందుతోంది. అయితే ఇందులో సంతృప్త కొవ్వులు అధికంగా ఉండటంతో అధిక మోతాదులో తీసుకుంటే గట్‌లో హానికరమైన బ్యాక్టీరియా పెరిగే అవకాశం ఉంటుందని హెచ్చరిస్తున్నారు. అంతేకాకుండా పేగుల రక్షణ వ్యవస్థపై కూడా ప్రతికూల ప్రభావం చూపే ప్రమాదం ఉంటుంది. పాశ్చరైజ్ చేయని పచ్చి పాలు గట్ ఆరోగ్యానికి మేలు చేస్తాయనే నమ్మకం కూడా ఇటీవలి కాలంలో బాగా వ్యాపించింది. అయితే ఇలాంటి పాలలో సాల్మొనెల్లా, ఈ-కోలి, లిస్టీరియా వంటి ప్రమాదకర బ్యాక్టీరియా ఉండే అవకాశం ఉంటుంది. ఇవి తీవ్రమైన జీర్ణ సంబంధిత ఇన్‌ఫెక్షన్లకు కారణమవుతాయి. ముఖ్యంగా పిల్లలు, గర్భిణీలు, బలహీన రోగనిరోధక శక్తి ఉన్నవారికి ఈ ప్రమాదం మరింత ఎక్కువగా ఉంటుంది.

క్లోరోఫిల్ వాటర్ సేఫ్ కాదు..

అలాగే గట్ డీటాక్స్ పేరుతో క్లోరోఫిల్ వాటర్ తాగడం కూడా ఇటీవల ట్రెండ్‌గా మారింది. అయితే మన జీర్ణవ్యవస్థకు ప్రత్యేకంగా డీటాక్స్ అవసరం లేదని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. క్లోరోఫిల్ వాటర్ వల్ల గట్ ఆరోగ్యం మెరుగుపడుతుందనే అంశానికి సరైన శాస్త్రీయ ఆధారాలు లేవు. దీనికి బదులుగా సహజ కూరగాయలు, ఆకుకూరలు తీసుకోవడం మరింత ప్రయోజనకరం. సోషల్ మీడియాలో వైరల్ అయిన బీన్‌టాక్ ఛాలెంజ్ లో రోజుకు రెండు కప్పుల బీన్స్ తినాలని ప్రోత్సహిస్తున్నారు. బీన్స్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉండటం నిజమే అయినప్పటికీ, ఒక్కసారిగా అంత మోతాదులో తీసుకోవడం చాలామందిలో కడుపు ఉబ్బరం, అసౌకర్యాన్ని కలిగించే అవకాశం ఉంటుంది. అందువల్ల బీన్స్ వినియోగాన్ని కూడా క్రమంగా పెంచుకోవడం ఉత్తమం.



హెర్బల్ ఉత్పత్తులు..

ఇక పారాసైట్ క్లెన్స్ పేరుతో మార్కెట్లో లభించే కొన్ని హెర్బల్ ఉత్పత్తులు కూడా విస్తృత ప్రచారం పొందుతున్నాయి. సాధారణంగా అభివృద్ధి చెందిన దేశాల్లో కనిపించే చాలా జీర్ణ సమస్యలకు పరాన్నజీవులు కారణం కావు. ఇలాంటి క్లెన్స్ ఉత్పత్తులు పేగులను చికాకు పెట్టడమే కాకుండా, పోషకాహార లోపాలకు కూడా దారితీసే అవకాశం ఉంటుంది. గట్ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సోషల్ మీడియాలో కనిపించే ప్రతి ట్రెండ్‌ను అనుసరించాల్సిన అవసరం లేదు. శాస్త్రీయ ఆధారాలతో కూడిన ఆహారపు అలవాట్లు, సమతుల ఆహారం, తగినంత నీరు, క్రమమైన వ్యాయామం వంటి దీర్ఘకాలిక ఆరోగ్యకరమైన పద్ధతులే జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తాయి.

వృద్ధాప్యంలో బీట్ రూట్ జ్యూస్ తాగితే ఎంతో మేలు.. సైంటిస్టుల అధ్యయనంలో వెల్లడి..

వృద్ధాప్యంలో అధిక రక్తపోటు అత్యంత సాధారణంగా కనిపించే ఆరోగ్య సమస్యల్లో ఒకటి. ఇది గుండె జబ్బులు, పక్షవాతం, ఇతర తీవ్రమైన ఆరోగ్య సమస్యల ప్రమాదాన్ని పెంచుతుంది. సాధారణంగా మందులు, జీవనశైలి మార్పులు రక్తపోటు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ, కొన్ని ఆహార పదార్థాలు కూడా అదనపు ప్రయోజనాలు అందించగలవా అనే అంశంపై పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా నిర్వహించిన ఒక అధ్యయనం బీట్‌రూట్ జ్యూస్ వృద్ధుల్లో రక్తపోటును తగ్గించడంలో సహాయపడుతుందని సూచించింది. ఈ పరిశోధనలో మొత్తం 75 మంది పాల్గొన్నారు. వీరిలో కొందరు 30 సంవత్సరాల లోపు వయస్సు కలిగినవారు కాగా, మరికొందరు 60 నుంచి 70 సంవత్సరాల మధ్య వయస్సు గలవారు. ఆహారంలో ఉండే నైట్రేట్లు రక్తపోటుపై ఎలాంటి ప్రభావం చూపుతాయో, వయస్సును బట్టి దాని ప్రభావంలో ఎలాంటి తేడాలు ఉంటాయో తెలుసుకోవడం ఈ అధ్యయనం లక్ష్యంగా నిర్ణయించుకున్నారు.



బీట్ రూట్ జ్యూస్ తాగిన వారిలో..

పరిశోధనలో భాగంగా పాల్గొన్నవారికి రెండు వారాల పాటు రోజుకు రెండు సార్లు నైట్రేట్‌లతో సమృద్ధిగా ఉండే సాంద్రీకృత బీట్‌రూట్ జ్యూస్ ఇచ్చారు. మరో రెండు వారాల కాలంలో నైట్రేట్లు తొలగించిన ప్లాసీబో జ్యూస్ అందించారు. ఈ రెండు దశల మధ్య విరామ కాలాన్ని కూడా పాటించారు, తద్వారా ఫలితాల కచ్చితత్వం మెరుగుపడింది. అధ్యయన ఫలితాల ప్రకారం నైట్రేట్‌లు అధికంగా ఉన్న బీట్‌రూట్ జ్యూస్ తాగిన వృద్ధుల్లో రక్తపోటు స్థాయిలు తగ్గినట్లు గుర్తించారు. అయితే యువకుల్లో ఇదే స్థాయిలో మార్పులు కనిపించలేదు. వయస్సు పెరిగేకొద్దీ శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్ ఉత్పత్తి తగ్గిపోవడం దీనికి ఒక కారణమై ఉంటుందని పరిశోధకులు భావిస్తున్నారు. బీట్‌రూట్‌లో సహజసిద్ధంగా నైట్రేట్‌లు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలోకి వెళ్లిన తర్వాత నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. నైట్రిక్ ఆక్సైడ్ రక్తనాళాలను సడలించి విస్తరింపజేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఫలితంగా రక్తప్రసరణ మెరుగుపడి రక్తపోటు స్థాయిలు తగ్గే అవకాశం ఉంటుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడడంలో నైట్రిక్ ఆక్సైడ్ ప్రాధాన్యత ఇప్పటికే శాస్త్రీయంగా నిర్ధారణ అయింది.

2026లోనూ నో రిలీజ్.. మరి ఇంకెప్పుడు?



తెలుగులో చాలామంది హీరోలున్నారు. వీళ్లలో స్టార్ హీరోలని పక్కనబెడితే కొందరు మిడ్ రేంజ్ హీరోలకు ప్రేక్షకుల్లో మంచి ఆదరణే ఉంది. కానీ అందుకు తగ్గట్లు వాళ్లు సినిమాలు తీయట్లేదు. తీసినా సరే అవి థియేటర్లలో రిలీజ్ కావట్లేదు. అలాంటి ఓ చిత్రమే 'స్వయంభు'. నిఖిల్ హీరో. ఇంతకీ ఈ మూవీ ఏమైంది? రిలీజ్ చేస్తారా చేయరా?స్వామి రారా, కార్తికేయ, ఎక్కడిపోతావు చిన్నవాడ సినిమాలతో హిట్స్ కొట్టిన నిఖిల్.. 'కార్తికేయ 2'తో దేశవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నాడు. ఈ క్రమంలోనే 'స్వయంభు' అనే పాన్ ఇండియా సినిమాని మూడునాలుగేళ్ల క్రితం ప్రకటించాడు. 2023 ఆగస్టులోనే దీని షూటింగ్ మొదలైంది. ఇప్పటికి మూడేళ్లు గడిచిపోయాయి గానీ సదరు చిత్రం రిలీజ్ జాడలేకుండా పోయింది. ఎప్పుడు థియేటర్లలోకి వస్తుందో తెలియని పరిస్థితి. ఈ ఏడాది ఫిబ్రవరిలో శివరాత్రికే 'స్వయంభు' రిలీజ్ చేసేస్తామని ప్రమోషన్లతో టీమ్ హడావుడి చేశారు. టీవీ షోల్లో పాల్గొని, పలు ఇంటర్వ్యూలు ఇచ్చారు. కానీ వాయిదా పడింది. వేసవికి వచ్చేస్తామని అన్నారు కానీ అదీ జరగలేదు. తర్వాత నుంచి టీమ్ సైలెంట్ అయిపోయింది. ఇప్పుడు నవంబరు నెల. మరో 50 రోజుల్లో 2026 పూర్తవుతుంది. ప్రాక్టికల్‌గా చూస్తే ఈ ఏడాదిలో రిలీజ్ అసాధ్యం. పోనీ వచ్చే ఏడాది వద్దామనుకుంటే సంక్రాంతి సీజన్ ఇప్పటికే ఫుల్ అయిపోయింది. ఫిబ్రవరి, మార్చి, ఆపై వేసవి బెర్తులు నిండిపోతున్నాయి. మరి 'స్వయంభు' ఎప్పుడొస్తుందో ఏంటో?'కార్తికేయ 2' హిట్ కాకముందు వరకు నిఖిల్ చేసిన సినిమాలు తెలుగులోనే రిలీజ్ అయ్యేవి. ఎప్పుడైతే ఈ పాన్ ఇండియా గోలలో పడ్డాడో అప్పటినుంచి రెగ్యులర్‌గా కనిపించకుండాపోయాడు. సాధారణ ప్రేక్షకులు చాలామంది ఇతడిని మర్చిపోయారు! 'స్వయంభు' కాకుండా రామ్ చరణ్ నిర్మాతగా 'ద ఇండియన్ హౌస్' అని ఓ ప్రాజెక్ట్ అనౌన్స్ చేశారు.రిలీజ్‌తో పాటు తన సినిమాలపై క్లారిటీ ఇవ్వాల్సిన అవసరం నిఖిల్‌కి ఎంతైనా ఉంది!

సినిమా న్యూస్

నాగచైతన్య 'వృషకర్మ' ఫస్ట్ సింగిల్ వచ్చేసింది

నాగ చైతన్య హీరోగా నటిస్తున్న చిత్రం 'వృషకర్మ'. కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా కనిపించనుంది. ఈ మూవీలో స్పర్ష్ శ్రీవాస్తవ విలన్‌గా నటిస్తున్నారు. బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర--సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై బీవీఎస్ఎన్ ప్రసాద్, సుకుమార్ నిర్మిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.అయితే ఈ చిత్రం నుంచి స్వాగ్ ఆఫ్ అర్జున్ పేరుతో ఫస్ట్ లిరికల్ సాంగ్‌ని విడుదల చేసింది చిత్ర బృందం. కాగా ఈ మూవీకి అజనీష్ లోకనాథ్ సంగీతమందిస్తున్నారు. ఇప్పటికే ఈ మూవీపై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



భారతీయ సినీ చరిత్రలోనే అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందిన చిత్రాల్లో ఒకటిగా ప్రచారం పొందుతున్న 'రామాయణ పార్ట్ 1' ప్రస్తుతం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. నవంబర్ 5న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ పౌరాణిక దృశ్యకావ్యంపై ప్రేక్షకుల్లో భారీ ఆసక్తి నెలకొంది. ముఖ్యంగా సినిమాలోని విజువల్ ఎఫెక్ట్స్, నటీనటుల ఎంపిక, నిర్మాణ వ్యయం గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో బాలీవుడ్ స్టార్ హీరో సల్మాన్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సల్మాన్ ఖాన్ తన తాజా చిత్రం 'మాతృభూమి: మే వార్ రెస్ట్ ఇన్ పీస్' ట్రైలర్ విడుదల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విలేకరులు 'రామాయణ' సినిమా గురించి ప్రశ్నించగా ఆయన ఆసక్తికరంగా స్పందించారు.

రూ.4 వేల కోట్ల బడ్జెట్ కాదు,రాముడు, సీత పాత్రల గొప్పతనంపై మాట్లాడాలి..



'రామాయణం' గురించి మాట్లాడేటప్పుడు కేవలం రూ.4 వేల కోట్ల బడ్జెట్, విజువల్ ఎఫెక్ట్స్ గురించి మాత్రమే చర్చించడం సరైన విధానం కాదని సల్మాన్ అభిప్రాయపడ్డారు. రాముడు, సీత, రావణాసురుడు వంటి గొప్ప పాత్రల ప్రత్యేకత, వాటి వెనుక ఉన్న భావోద్వేగాలు, వాల్మీకి రామాయణంలోని మూల కథను తెరపై ఎలా ఆవిష్కరించారనే విషయాలపై ఎక్కువగా దృష్టి పెట్టాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం ఎంత అభివృద్ధి చెందినా, గ్రాఫిక్స్ ఎంత అద్భుతంగా ఉన్నా కథలోని అసలు సారాంశమే ప్రేక్షకులకు గుర్తుండిపోతుందని ఆయన వ్యాఖ్యల సారాంశం.ఇదే సందర్భంలో తన 'మాతృభూమి' సినిమాలోని కథానాయకుడి పాత్ర గురించి కూడా సల్మాన్ మాట్లాడారు. శ్రీరాముడు కేవలం గొప్ప యోధుడు మాత్రమే కాదని, ఉత్తమ కుమారుడిగా, మంచి భర్తగా, బాధ్యతాయుతమైన వ్యక్తిగా



ఆయనకు ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. శ్రీరాముడిలో కనిపించే ఈ గొప్ప లక్షణాలు తన 'మాతృభూమి' చిత్రంలోని కథానాయకుడి పాత్రలోనూ కనిపిస్తాయని సల్మాన్ వెల్లడించారు. దీంతో ఆయన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ అభిమానుల్లో చర్చకు దారితీశాయి. దర్శకుడు నితేశ్ తివారీ తెరకెక్కిస్తున్న ఈ చిత్రాన్ని నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నారు. మహర్షి వాల్మీకి రామాయణం ఆధారంగా రెండు భాగాలుగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. ఇందులో శ్రీరాముడిగా రణ్‌బీర్ కపూర్, సీతాదేవిగా సాయి పల్లవి, రావణాసురుడిగా యశ్, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తున్నారు. వీరితో పాటు రవి దూబే, అనుపమ్ ఖేర్, కాజల్ అగర్వాల్, రకుల్ ప్రీత్ సింగ్, వివేక్ ఒబెరాయ్, అరుణ్ గోవిల్, రాఘవ్ జుయల్ తదితరులు కీలక పాత్రలు పోషించారు.

అలియాస్ రుక్మిణి'లో యంగ్ లుక్‌లో నితిన్.. కృష్ణగా సరికొత్త అవతారం!



నేచురల్ స్టార్ నాని నిర్మాణంలో తెరకెక్కుతున్న మరో ఆసక్తికరమైన చిత్రం 'అలియాస్ రుక్మిణి'. 'కోర్ట్' సినిమాతో నిర్మాణ రంగంలో మంచి విజయాన్ని అందుకున్న నాని, తన యూనానిమస్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై ఈ రొమాంటిక్ డ్రామాను నిర్మిస్తున్నారు. 'దండోరా' సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న మురళీకాంత్ దేవసోత్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. నితిన్ హీరోగా నటిస్తుండగా, ఆఫియా సయ్యద్ కథానాయికగా కనిపించనున్నారు. దీప్తి గంట ఈ చిత్ర నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. తాజాగా చిత్ర బృందం విడుదల చేసిన ప్రమోషనల్ వీడియో ప్రేక్షకుల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇందులో నితిన్ కృష్ణ అనే పాత్రలో సరికొత్త అవతారంలో కనిపించారు. రుక్మిణి తన జీవితంలోకి రాకముందు కృష్ణ ఎలా ఉండేవాడు? అతడి యవ్వనం, అల్లరి, అమాయకత్వం ఎలా ఉండేవి? అనే అంశాలను ఈ వీడియో ద్వారా పరిచయం చేశారు. ముఖ్యంగా నితిన్ లుక్ అభిమానులను ఆకట్టుకుంటోంది.ఈ ప్రమోషనల్ వీడియోలో దర్శకుడు మురళీకాంత్ దేవసోత్.. రుక్మిణి పాత్రలో నటిస్తున్న ఆఫియా సయ్యద్‌తో యువకుడైన కృష్ణ గురించి మాట్లాడతారు. ఆ తర్వాత నితిన్ ఎంట్రీ ఇస్తారు. ఈ సినిమాలో ఆయన దాదాపు పదేళ్ల చిన్నవాడిగా కనిపించేలా తన రూపాన్ని మార్చుకున్నారు. చక్కగా సెట్ చేసిన జుట్టు, పలుచటి మీసం, ఆవాలు రంగు టీషర్ట్‌తో చాలా యంగ్‌గా కనిపించారు.

సూర్య కెరీర్‌లో అరుదైన రికార్డ్..

సూర్య నటించిన 'సీన్' సినిమా బాక్సాఫీస్ వద్ద సరికొత్త రికార్డు సృష్టించింది. తొలి రోజే తమిళంలో రూ.16.15 కోట్లు, తెలుగులో రూ.3 కోట్ల నెట్ వసూళ్లు సాధించి.. 'కరుప్పు', 'విశ్వనాథ్ అండ్ సన్స్' చిత్రాల ఓపెనింగ్ కలెక్షన్లను అధిగమించింది. మొత్తంగా రూ.19.15 కోట్ల నెట్‌తో సూర్య కెరీర్‌లోనే అత్యధిక తొలి రోజు వసూళ్లు సాధించిన చిత్రంగా నిలిచింది. సూర్య కెరీర్‌లో అరుదైన రికార్డ్.. తొలి రోజు వసూళ్లలో 'సీన్' సరికొత్త సంచలనం!తమిళ స్టార్ హీరో సూర్య తన కెరీర్ లోనే రేర్ రికార్డ్ ను కైవసం చేసుకున్నాడు. ఈ యేడాది సూర్య నటించిన 'కరుప్పు' సినిమా మే 15వ తేదీ విడుదలైంది. అది రూ. 300 కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. ఆ తర్వాత సూర్య నటించిన 'విశ్వనాథ్ అండ్ సన్స్' ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా రెండు వందల కోట్ల గ్రాస్ ను వసూలు చేసింది. ఇదే నేపథ్యంలో నవంబర్ 6న దీపావళి కానుకగా వచ్చిన 'సీన్' సైతం పాజిటివ్ టాక్‌తో బాక్సాఫీస్ బరిలో దూసుకుపోతోంది. దీపావళికి హిందీ సినిమా 'రామాయణం', నయనతార



'మహాశక్తి' కూడా విడుదలయ్యాయి. అయితే వాటికంటే మిన్నగా 'సీన్' సినిమాకు మంచి టాక్ వచ్చింది. చిత్రం ఏమంటే... సూర్య 'కరుప్పు', విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమాల ఫస్ట్ డే కలెక్షన్స్ ను సైతం 'సీన్' క్రాస్ చేసి, కొత్త రికార్డును క్రియేట్ చేసింది